తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
31 మార్చి 2024
సంపుటి : 01
సంచిక : 303
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## భారతరత్న పురస్కారాలు





- పివికి భారతరత్నను అందుకున్న కుమారుడు
- నేడు అద్వానీకి ఇంటికి వెళ్లి అందచేయనున్న రాష్ట్రపతి



**తరంగాలు-న్యూఢిల్లీ,**

రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో దివంతగ ప్రధాని పివి నరసింహా రావుకు భారతరత్న పురస్కారం అందించారు. ఈ ఏడాది పలువురు ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాలను ప్రకటించింది. వారిలో మాజీ ప్రధాని పీవీ నరసింహరావు, బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత ఎం ఎస్ స్వామినాథన్, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ ఉన్నారు. న్యూఢిల్లోని రాష్ట్రపతి భవన్‌లో ఈ పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము -మిగతా 2 లో

## అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

- మంచినీటి సరఫరాకు గ్రామాల వారీగా యాక్షన్ ప్లాన్
- వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ప్రణాళికలు
- విద్యుత్, నీటి సరఫరాలపై నిరంతర నిఘా
- అధికారులను ఆదేశించిన సిఎం రేంవత్ రెడ్డి



**తరంగాలు-హైదరాబాద్,**

రాష్ట్రంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సచివాలయంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు సీఎం రేవంత్ రెడ్డి. వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రిజర్వాయర్లలో సరిపడా నీరుందని, నిరంతర నీటి సరఫరాపై దృష్టి పెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. తాగునీటి సమస్య రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఏప్రిల్, మే,జూన్ వరకు స్థానికంగా ఉన్న నీటి వనరులను -మిగతా 2 లో

## దిగ్విజయంగా మేమంతా సిద్ధం యాత్ర

- నాలుగోరోజు కర్నూలు జిల్లాలో పర్యటన
- ప్రజలతో నేరుగా ముచ్చటించిన సిఎం జగన్
- పెన్షన్లు ఎక్కడా లేని విధంగా ఇస్తున్నామని వెల్లడి






**తరంగాలు కర్నూలు**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టి న 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర దిగ్విజయంగా కొనసాగుతోంది. నాలుగో రోజు యాత్రలో భాగంగా కర్నూలు జిల్లా తుగ్గలి, రాతన గ్రామ ప్రజలతో ముఖ్యమంత్రి జగన్ ముచ్చటించారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు. అలాగే లబ్దిదారులతో ముచ్చటించి వారి అభిప్రాయాలను, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ఫింఛన్ కోసం రెండు మూడు రోజులు బయట -మిగతా 2 లో



## కెటిఆర్‌పై క్రిమినల్ కేసు

### రేవంత్‌పై వసూళ్ల ఆరోపణలు

హైదరాబాద్, :బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. సీఎం రేవంత్ రెడ్డి రూ. 2500 కోట్లు వసూలు చేసి కాంగ్రెస్ పెద్దలకు పంపారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై హనుమకొండ పోలీసులకు కాంగ్రెస్ నేత బత్తిన శ్రీనివాస్ రావు ఫిర్యాదు చేశారు. అయితే హనుమకొండ పోలీసులు ఆ కేసును బంజారా హిల్స్ స్టేషన్‌కు -మిగతా 2 లో

## నేడు కేసీఆర్ పర్యటన



- ఎండిన పంటల పరిశీలనకు కెసిఆర్
- నేడు జనగామ,భువనగిరి జిల్లాల్లో పర్యటన
- పంటలు పరిశీలించి రైతులతో ముఖాముఖి

**తరంగాలు-హైదరాబాద్**

సాగునీరు అందక పంటలు ఎండిపోయి, అకాల వర్షాలతో దెబ్బతిని అల్లాడుతున్న రైతాంగానికి ధైర్యాన్ని నూరిపోసేందుకు బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. పలు జిల్లాల్లో ఎండిన పంటలను పరిశీలించి రైతులను ఓదార్చనున్నారు. ఆదివారం ఆయన నేరుగా రైతుల వద్దకు వెళ్లి, మీకు మేము అండగా ఉంటామన్న భరోసా కల్పించ నున్నారు. సూర్యాపేట, నల్లగొండ, -మిగతా 2 లో

## జగన్ బెండ్ తీయడం ఖాయం

- అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తా
- శ్రీకాళహస్తి ప్రజాగళం సభలో చంద్రబాబు

**తరంగాలు /శ్రీకాళహస్తి,**

ప్రజలు జగన్ బెండ్ తీయడం ఖాయమైందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా 8 డీఎస్సీలు పెట్టా.. ఐదేళ్ల పాలనలో ఒక్కసారి కూడా డీఎస్సీ వేయలేని పాలన జగన్‌ది అని విమర్శించారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తామని చంద్రబాబు ప్రకటించారు. పదవి ఉంటే ఒదిగి పనిచేసిన వ్యక్తి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అని గుర్తు చేశారు. ప్రజాగళం సభలు జనంతో కళకళలాడు తుంటే.. సిద్ధం సభలు వెలవెలబోతున్నాయి. జగన్ ఓ విధ్వంసకారుడు, అహంకారి, అవినీతిపరుడు. రేణిగుంట విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా అభివృద్ధి చేశాం. తిరుపతి, చెన్నైలో విమానాశ్రయాలు ఉన్నాయి. నెల్లూరులో కూడా -మిగతా 2 లో





## వారాహికి అనుమతి నిరాకరణ

- అధికారుల తీరుతో పవన్ ఆసహనం

**తరంగాలు/కాకినాడ,**

కాకినాడలో బహిరంగ సభ పాల్గొనేందుకు వారాహి వాహనంలో వెళ్లాలనుకున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు అధికారులు అనుమతి లభించలేదు. ప్రతి సభలోనూ ఈ వాహనాన్ని వినియోగిస్తున్నారు కాబట్టి.. అదే సెంటిమెంట్‌ని కాకినాడ సభలోనూ రిపీట్ చేయాలని భావించారు. ఆ వాహనంపై ఎక్కి, సభలో ప్రసంగించాలని -మిగతా 2 లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో అధికారులపై చర్యలు

2 లో



- ఇద్దరు అధికారులపై కొనసాగుతున్న విచారణ
- ఇద్దరినీ సస్పెండ్ చేసిన డిజిపి

## కాంగ్రెస్ రాగానే 9 గ్యారెంటీల అమలు

**తరంగాలు/విజయవాడ,**

కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే 9 గ్యారెంటీలు అమలు చేస్తామని ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి ప్రకటించారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా -మిగతా 4 లో



# భారతరత్న పురస్కారాలు

(మొదటి తరువాయి)

చేతుల మీదగా ప్రదానం చేశారు. ఆ పురస్కారాలను వారి కుటుంబ సభ్యులు అందుకున్నారు. ఆ క్రమంలో పీవీ నరసింహరావుకు ప్రకటించిన భారతరత్న పురస్కారాన్ని ఆయన కుమారుడు పీవీ ప్రభాకరరావు అందుకున్నారు. చరణ్ సింగ్, స్వామినాథన్, కర్పూరీ ఠాకూర్‌ల పురస్కారాలను వారి కుటుంబ సభ్యులు అందుకున్నారు. ఈ భారతరత్న పురస్కార కార్యక్రమానికి ప్రధాని మోడీ, అమిత్‌షాలతో పాటు పలువురు కేంద్ర మంత్రులతోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అద్వానీకి పురస్కారం ప్రకటించినా ఆరోగ్యం, వయసు పైబడడంతో ఆయన మాజరు కాలేదు. ఆయనకు ఆదివారం నేరుగా ఇంటికి వెళ్లి రాష్ట్రపతి స్వయంగా పురస్కారం అందిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రదాని మోడీ కూడా పాల్గొంటారు. ఆలస్యం అయినా మట్టిలో మాణిక్యం పీవీ నరసింహారావు కు భారతరత్న ఇవ్వడం మంచి పని అని ఆయన మనవడు పీవీ సుభాష్ న్యూఢిల్లీలో పేర్కొన్నారు. భారత ప్రధానిగా దేశం కోసం, ప్రజల కోసం ఆయన చేసిన మంచి సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి.. ఆయనకు ఈ పురస్కారాన్ని ప్రకటించిందని తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పీవీ నరసింహారావుకు ఎంత అన్యాయం జరిగిందో అందరికీ తెలిసిందేనని ఆయన చెప్పారు. ప్రధానిగా పీవీ నరసింహారావు చేసిన మంచి పనులను వారి ఖాతాలో వేసుకొని.. చెడు జరిగిందటూ పీవీని అవమానించారని ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. అయితే పీవీకి భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిన నేపథ్యంలో ప్రధాని మోదీకి ఈ సందర్భంగా సుభాష్ రావు ధన్యవాదాలు తెలిపారు. మా తండ్రి పీవీ నరసింహారావుకు భారతరత్న రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన కుమార్తె శారదా దేవి వెల్లడించారు. పీవీకి భారతరత్న ప్రకటించడం పట్ల ఆయన కుటుంబ సభ్యులు సంతోషం

# నేడు కేసీఆర్ పర్యటన

(మొదటి తరువాయి)

జనగామ జిల్లాల్లోని పలు మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. ఆదివారం ఉదయం 8:30 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లి నుంచి జిల్లాల పర్యటనకు రోడ్డు మార్గంలో బయల్దేరుతారు. జనగామ జిల్లాలోని ధరావత్ తండాకు ఉదయం 10:30 గంటలకు చేరుకుంటారు. అక్కడ ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. 11:30 గంటలకు సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి మండలం, అర్వపల్లి మండలం, సూర్యాపేట రూరల్ మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు సూర్యాపేట రూరల్ మండలం నుంచి బయల్దేరి.. 1:30 గంటల వరకు సూర్యాపేట నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులోనే లంచ్ చేయనున్నారు. 3 గంటలకు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుంచి నల్లగొండ జిల్లాకు బయల్దేరుతారు. సాయంత్రం 4:30 గంటలకు నిడమనూరు మండలానికి చేరుకుని ఎండిపోయిన పంటలను పరిశీలించనున్నారు. సాయంత్రం 6 గంటలకు నిడమనూరు నుంచి ఎర్రవెల్లికి బయల్దేరనున్నారు. రోడ్డు మార్గం గుండా ప్రయాణించి రాత్రి 7 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లికి చేరుకోనున్నారు.

# కెటిఆర్‌పై క్రిమినల్ కేసు

(మొదటి తరువాయి)

అక్కడి పోలీసులు బదిలీ చేశారు. కేటీఆర్‌పై బంజారాహిల్స్ పోలీసులు ఐపీసీ 504,505(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాజాగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన సికింద్రాబాద్ లోక్?సభ నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? బీజేపీ ప్రభుత్వమా? అని అర్థం కావడం లేదన్నారు. సామంత రాజులా రేవంత్ ఢిల్లీకి రూ.2500 కోట్లు కప్పం కట్టారని ఆరోపించారు. దీనికోసం ఆయన అందరినీ బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమన్నాయి.

# జగన్ బెండ్ తీయడం ఖాయం

(మొదటి తరువాయి)

ఓ విమానాశ్రయం నిర్మించాలని భావించా. రేణిగుంటలో ఎన్నో పరిశ్రమలు ఏర్పాటు చేశాం. మనం పరిశ్రమలు తెస్తే వైకాపా నేతలు వాటి నుంచి వసూళ్లు మొదలుపెట్టారు. శ్రీకాళహస్తి, తిరుపతి, కాణిపాకం కలిపి టెంపుల్ టూరిజం ఏర్పాటుకు చర్యలు చేపట్టాం. ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం మోపాం. స్మగ్లర్లకు వైకాపా టికెట్లు ఇచ్చింది. తెదేపా హయాంలో కోతలు లేని కరెంట్ ఇచ్చాం. ఎస్సీ ఎమ్మెల్యేలందరినీ మార్చడం జగన్ మార్క్. తన సామాజిక వర్గానికే డబుల్ ప్రమోషన్ ఇవ్వడం ఆయన మార్క్. ఐదేళ్లుగా గాడితప్పిన పాలనను మేం వచ్చాక సరిచేస్తాం. రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తాం. అభివృద్ధి అంటే పేదవాడి ఆదాయం పెరగాలి. మద్య నిషేధం అన్నారు.. దానిపైనే రూ.25వేల కోట్లు అప్పు తెచ్చారు. మా హయాంలో సంక్షేమానికి 19.5శాతం ఖర్చు చేశాం. వైకాపా హయాంలో సంక్షేమానికి 13.5 శాతం ఖర్చు చేశారని విమర్శించారు.

# వారాహికి అనుమతి నిరాకరణ

(మొదటి తరువాయి)



రంగంలోకి దిగి, వారాహి వినియోగానికి పర్మిషన్ ఇవ్వలేదు. తాము వారాహికి అనుమతులు ఇవ్వలేమని, చిన్నపాటి డీసీఎంకి మాత్రమే అనుమతి ఇస్తామని అధికారులు తెలిపారు. ఎందుకని జనసేన నేతలు ప్రశ్నించగా.. అందుకు సరైన సమాధానం ఇవ్వలేదు. తాము ఎట్టి పరిస్థితుల్లోనూ వారాహికి పర్మిషన్ ఇవ్వలేమని చెప్పారు. చివరికి ప్రయోజనం లేదనుకున్న పవన్ కళ్యాణ్.. వారాహిని పక్కన పెట్టేయాల్సి వచ్చింది. హోటల్ నుంచి బహిరంగ సభ వేదిక వద్దకు నేరుగా వెళ్లిపోయారు. ఇది అధికార వైసీపీ ఆడుతున్న జగన్నాటకమని అర్థం చేసుకొని, పవన్ వేరే వాహనంలో వెళ్లారు. నిజానికి.. వారాహిలో వెళ్తే, పురోహుతిక అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించాలని పవన్ భావించారు. కానీ.. వారాహికి అనుమతి ఇవ్వకపోవడంతో, పూజలు రద్దు చేసుకొని, సభకు బయలుదేరారు. తప్పని పరిస్థితిలో మరో వాహనం ఎక్కి, పవన్ తన ప్రసంగాన్ని కొనసాగించాల్సి వచ్చింది.

# అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

(మొదటి తరువాయి)

ఉపయోగించుకోవాలని సూచించారు. బోర్ వెల్స్, బావులను తాగునీటి అవసరాలకు ఉపయోగించాలని ఆదేశించారు. నీటి వృథాపై ప్రజలకు అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలన్నారు. తెలంగాణలో అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేయాలని తాగునీటికి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. ఎండాకాలం కావటంతో రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ పెరిగిందని, అందుకు సరిపడే విద్యుత్తును అందించేందుకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. డిమాండ్‌కు సరిపడేంత విద్యుత్తు అందుబాటులో ఉందని, కరెంటు పోయిందనే ఫిర్యాదు రాకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎక్కడైనా సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించాలని సూచించారు. రోజురోజుకూ ఎండలు మండుతుండటం విద్యుత్తు డిమాండ్ పెరుగు తుండటంతో రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విద్యుత్తు లభ్యత, తక్షణ అవసరాలపై ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చారు. గత ఏడాది కంటే రాష్ట్రంలో ఈ ఏడాది అత్యధికంగా విద్యుత్తును సరఫరా చేయటం కొత్త రికార్డును నమోదు చేసిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మార్చిలో డిమాండ్ గణనీయంగా పెరిగిందని, పీక్ డిమాండ్ ఉన్నప్పటికీ కోత లేకుండా విద్యుత్తును అందించటంలో డిస్కంలు సమర్థ వంతమైన పాత్ర పోషించాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఉప ముఖ్యమంత్రి, విద్యుత్తు శాఖ మంత్రి భట్టి విక్రమార్కని ఈ విషయంలో అభినందించారు. గత ఏడాదితో పోలిస్తే డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్తు సరఫరా గణనీయంగా పెరిగిందని తెలిపారు. రాష్ట్రంలో సగటున 9712 మెగావాట్ల విద్యుత్తు లోడ్ ఉంటుందన్నారు. గత రెండు వారాలుగా 14000 మెగా వాట్ల నుంచి 15000 మెగావాట్ల పీక్ డిమాండ్ ఉంటోంది. ఏప్రిల్ నెల రెండో వారం వరకు ఇంచుమించుగా ఇదే స్థాయిలో డిమాండ్ ఉంటుందని విద్యుత్తు అధికారులు అంచనా వేశారు. వేసవి అవసరాలకు అనుగుణంగా విద్యుత్తు సరఫరా చేసే కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా, పంటలు ఎండిపోకుండా, పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని చెప్పారు. గత ఏడాది జనవరి నుంచి మార్చి వరకు సగటున రోజుకు 239.19 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా అయిందన్నారు. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలల్లో రోజుకు సగటున 251.59 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా జరిగిందని చెప్పారు. గత ఏడాది మార్చి 14వ తేదీన 297.89 మిలియన్ యూనిట్లు సరఫరా అత్యధిక రికార్డు కాగా.. ఈ ఏడాది 308.54 మిలియన్ యూనిట్లతో కొత్త రికార్డు నమోదైందని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ గత ఏడాదితో పోలిస్తే విద్యుత్తు సరఫరా మెరుగుపడిందని వివరించారు. అలాగే ఃరాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఏప్రిల్, మే, జూన్ వరకు స్థానికంగా ఉన్న నీటి వనరులను ఉపయోగించుకోవాలని సీఎం ఆదేశించారు. బోర్ వెల్స్, బావులన్నింటినీ తాగునీటి అవసరాలకు వాడుకోవాలని, సమీపంలో ఉన్న నీటి వనరులన్నింటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకుండా జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. సమస్య ఉన్న చోట తక్షణ పరిష్కారాలను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ఒక సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని ఆదేశించారు. వేసవి కోసం ప్రత్యేకంగా గ్రామాల వారీగా డ్రింకింగ్ వాటర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని చెప్పారు. అవసరాన్ని బట్టి రాష్ట్ర స్థాయి నుంచి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలలో తాగునీటి కొరతను అధిగమించేందుకు వాటర్ ట్యాంకులు అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. ట్యాంకర్లు బుక్ చేస్తే ఆలస్యం లేకుండా 12 గంటల్లోపు అవసరమైన చోటికి చేరేలా చూడాలని, అందుకు సరిపడినన్ని ట్యాంకర్లు సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

# దిగ్విజయంగా మేమంతా సిద్ధం యాత్ర





(మొదటి తరువాయి)

ఉండేవాళ్లం. గతంలో మా వికలాంగుల్లోనే వైకల్యానికి పర్సెంటేజ్ ప్రకారం తేడా చూపించేవాళ్లు. జగనన్న వచ్చాక ఆ తేడా లేకుండా మూడువేల పెన్షన్ ఇస్తున్నారు. అందుకు మీకు ధన్యవాదాలు అని అన్నారు. మన ప్రభుత్వం రాకమునుపు ఐదేళ్ల చంద్రబాబు పాలనలో 4సం.ల 10 నెలలు పెన్షన్ - రూ.1000. మీ బిడ్డ హయాంలో పెన్షన్ రూ.2 వేల నుండి రూ.3వేలకు పెంచుకుంటూ వెళ్లాం. దేశం మొత్తంలోనే మూడు వేల పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం దేశంలోనే ఇంకొక్కటి లేదు. మన రాష్ట్రంలో పెన్షన్ల కోసం ఖర్చు చేస్తున్నది సంవత్సరానికి 24,000 కోట్ల రూపాయిలు. మన తర్వాత మిగతా రాష్ట్రాలు అంటూ జగన్ వివరించారు. రెండో స్థానంలో తెలంగాణా 12వేల కోట్లు, మూడు, నాలుగు స్థానాల్లో 8వేల కోట్లు, 6 వేల కోట్లు, 4వేల కోట్లు, పెన్షన్ చూస్తే రూ.500, పక్కన ఒడిస్సాలో, ఉత్తర ప్రదేశ్ లో కూడా కేవలం రూ.500. ఒక్క మన ప్రభుత్వంలోనే అవ్వాతాతలు, వితంతువులైన అక్కచెల్లెమ్మల మీద ప్రేమ, అభిమానం చూపిస్తూ 66లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. గతంలో రాష్ట్రంలో పెన్షన్ల సంఖ్య 33 లక్షలు మాత్రమే. మనం ఇస్తున్న 66 లక్షల పెన్షన్లలో 45 లక్షలు నా అక్కచెల్లెమ్మలు, నా అవ్వాతాతలే. ఇది గుర్తించమని కోరుతున్నాను అని సీఎం వైఎస్ జగన్ అన్నారు. ఈ సందర్భంగా ఓ వికాలాంగుడు మాట్లాడుతూ..మీ ఓదార్పు యాత్ర మొదలు నేటి మేమంతా సిద్ధం యాత్ర వరకూ 100 కార్యక్రమాల్లో నే పాల్గొన్నాను అన్నా. పోలీసులు అడ్డుపడ్డా సరే ఆగలేదు. నాకు కళ్లు లేవు అయినా నీ కళ్లతోనే నేను చూస్తున్నాను అని భావిస్తున్నాను. ఒక్కసారి నిన్ను తాకాలని ఆశపడుతున్నాను. ఇక మా నియోజకవర్గం శింగనమలకు ఓ టిప్పర్ డ్రైవర్‌ను అభ్యర్థిగా పెట్టారని చంద్రబాబు అంటున్నాడు. టిప్పర్ వచ్చి గుద్దితే సైకిల్ ఉంటుందా? అని అడుగుతున్నాను. వైయస్సార్ కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న టిప్పర్ డ్రైవర్‌కి చంద్రబాబు భయపడుతున్నాడు అంటే మా వీరాంజనేయులు గెలుపు ఖాయం అయినట్టే అని చెబుతున్నా. నాకు కనిపించదు. కానీ బాబుకు కనిపిస్తుంది కదా.,.. చంద్రబాబూ...నువు చూడు.... రేపు శింగనమలలో జూన్ 4వ తారీకున గెలిచి, జెండా ఎగరేసి, జగనన్నకు నేనే స్వయంగా స్వాగతం పలుకుతాను అన్నాడు. అన్నా నేను ట్రాన్స్ కోలో పనిచేసేవాడిని. ఒక ప్రమాదంలో పైనుంచి పడి నడుం విరిగింది. డ్రోన్ సభలో నన్ను పిలిచి మీరు ఐదు లక్షలు సహాయం అందించారు. మా నాన్నకు 3వేలు పెన్షన్ అందిస్తున్నారు. మీ మేలు మరిచిపోలేను. మిమ్మల్ని చూసేందుకే నా కుటుంబం అంతా ఇక్కడకు ఉదయం 6 గంటలకే వచ్చి ఎదురు చూస్తున్నా అని మరొకరు అన్నారు. రెండేళ్ల క్రితం మా నాన్నగారికి రెండు కిడ్నీల్ ఫెయిల్ అయ్యాయి. డయాలసిస్ చేయాలని చెప్పారు. నంద్యాల, కర్నూల్ లో పెద్ద హాస్పటల్ అనడంతో గౌరీగోపాల్ హాస్పటల్ లో డయాలసిస్ చేయించుకోమన్నారు. ఆ ఆసుపత్రి పేరు ఎందుకు చెబుతున్నామంటే ఎంతో డబ్బు ఉంటేనో, బాగా పెద్దవాళ్లు అయితేనో మాత్రమే అక్కడ వైద్యం చేయించుకోగలరు అంటారు. అలాంటి ఆసుపత్రిలో మా నాన్నకు డయాలసిస్ జరిగింది. అది ఆరోగ్యశ్రీ వల్లే సాధ్యం అయ్యింది. దాని తర్వాత మా నాన్నకు కిడ్నీ మార్పిడి చికిత్సను కూడా ఆరోగ్యశ్రీ ద్వారా ఒక్కరూపాయి ఖర్చు లేకుండా చేయించుకోగలిగాం. ఆరోగ్య శ్రీ తరఫున అధికారులు మాకు వెన్నంటి ఉండి ఎంతో సాయం చేసారు. మీరు మా ఇంటి పెద్దగా మాకు అన్నీ చేసారు. అందుకే మిమ్మలన్నే మా పెద్దన్నగా భావిస్తున్నాను అని జనార్థన్ రెడ్డి అనే వ్యక్తి అన్నాడు. జగనన్నా మేము రైతులం. నీవు ఇస్తున్న రైతు భరోసా డబ్బును విత్తనాలకు, ఎరువులకు ఉపయోగించుకుంటున్నాం. ఇంటిపట్టా ద్వారా సొంత ఇంటి కల నెరవేరింది. మా పిల్లల చదువుల కోసం అమ్మఒడి ఇస్తున్నారు. ప్రజల గుండెల్లో నమ్మకం, ధైర్యం మీరు. ఆ నమ్మకం, ధైర్యాన్ని మేము ఎప్పటికీ కోల్పోము. మిమ్మల్ని గెలిపించుకోవాడానికి మేమంతా సిద్ధం అన్నా అంటూ ఓ మహిళారైతు తెలిపారు. ఇలా ప్రతి ఒక్కరూ తమ అందుకున్న సాయం గురించి వివరించారు. జగన్ చేస్తున్న మేలును మరవలేమని అన్నారు. ఇకపోతే ప్రతి మండలానికీ రెండు జూనియర్ కాలేజీలు పెట్టబోతున్నామని, అందులో ఒకటి ప్రత్యేకంగా ఆడపిల్లలకోసమే పెడుతున్నామని సిఎం జగన్ తెలిపారు. ప్రతి మండలంలో ఉన్న రెండు హైస్కూల్ ను జూనియర్ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేస్తున్నట్టు తెలియజేసారు. ఇదంతా నాడు నేడు ద్వారా దశలవారీగా జరుగుతుందని మీ పిల్లలను ఇంటర్ వరకూ మీ మండలంలోనే చదివించుకోవచ్చని సిఎం జగన్ భరోసా ఇచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో అధికారులపై చర్యలు

**-ఇద్దరు అధికారులపై కొనసాగుతున్న విచారణ**
**-ఇద్దరినీ సస్పెండ్ చేసిన డిజిపి**

తరంగాలు-హైదరాబాద్,

ఫోన్ ట్యాపింగ్ కేసులో అధికారులపై చర్యలకు ఉన్నతాధికారులు ఉపక్రమించారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్ట్ అయిన అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగరావులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ రవి గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ప్రస్తుతం ఈ అధికారులు కస్టడి విచారణ ఎదుర్కొంటున్నారు. మరోవైపు బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే ఫోన్



టాపింగ్‌కు సంబంధించి కీలకమైన ఆధారాలను దర్యాప్తు బృందం సేకరించింది. శనివారం ఉదయం 8 గంటల నుంచి అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగారావులను న్యాయవాది సమక్షంలో పోలీసులు విచారిస్తున్నారు. ఇక ఫోన్ టాపింగ్ కేసులో వీరిద్దరు కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. అలాగే వీరిద్దరి ఫోన్‌లో వాట్సాప్ చాటింగ్‌ని సైతం ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. ఇక ఇదే కేసులో మరో ఇద్దరు సిఐలను సైతం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. రాధా కిషన్ రావు ఇచ్చిన సమాచారం మేరకే ఈ ఇద్దరిని దర్యాప్తు బృందం ప్రశ్నిస్తోంది. రాధాకిషన్‌రావును వారం రోజులపాటు కస్టడీ కోరుతూ నాంపల్లి కోర్టులో పోలీసులు సోమవారం పిటిషన్ వేయనున్నారు. అయితే ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో లింకులున్న రాజకీయ నాయకులను త్వరలో విచారణకు పిలిచేందుకు.. నోటీసులు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.

# రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన యం ఎల్ ఏ బత్తుల లక్ష్మారెడ్డి



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ పట్టణంలో మరియు వేములపల్లి మండలంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి-బిఎల్ఆర్ పాస్టర్స్ తో కలసి పాల్గొన్నారు.. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి పవిత్రమైన, శాంతియుతమైన దైవ కార్యంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# వలస ఆదివాసి గ్రామంలో సమస్యలపై ప్రత్యేక దృష్టి

- సమస్యలను ఐటిడిఏ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళతాం
- పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు





పినపాక/తరంగాలు

వలస ఆదివాసి గ్రామాల్లో సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం అమరారం గ్రామపంచాయతీ తిర్లాపురం వలస ఆదివాసి గ్రామంలో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ వీరబాబు తో కలిసి పర్యటించారు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మడివి రమేష్ తో కలిసి తిర్లాపురం గ్రామంలో తిరుగుతూ అక్కడ వలస ఆదివాసి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించారు. గ్రామంలో ఉన్న అంగన్వాడి పాఠశాలను పరిశీలించి ఆహార అందించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీలో చదివే బాల బాలికలకు బిస్కెట్లను స్నాక్స్ అందించారు. గ్రామంలో తాగునీటి సమస్యపై గ్రామంలో ఉన్న గిరిజనులు మొత్తం ఎంపీఓ ముందుకు తీసుకుని వచ్చారు. గ్రామంలో కరెంటు సౌకర్యం లేకపోవడంతో సోలార్ సిస్టం ద్వారా త్వరలోనే బోరు ఏర్పాటు చేస్తామని ప్రణాళికలు సైతం పంపామని తెలియజేశారు. అనంతరం గ్రామంలో గ్రామస్తులతో కూర్చుని సమస్యలను స్వయంగా విన్నారు. తమకు ఉపాధి హామీ పని కల్పించాలని ఆయనను గిరిజనులు వేడుకున్నారు. వెంటనే ఏపీఓ వీరభద్ర స్వామి తో మాట్లాడి వారికి ఉపాధి హామీ కార్డులు ఇచ్చేలా చూడాలని కోరారు. అక్కడ గల రహదారులను పరిశీలించారు. రాత్రి వేళల్లో చీకట్లో ఉంటున్నామని తెలుపగా సోలార్ ద్వారా వెంటనే మూడు లేదా నాలుగు లైట్లు ఏర్పాటు చేయాలని సెక్రటరీని ఆదేశించారు. అందరూ పోస్టల్ శాఖ ద్వారా అకౌంట్లు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎంపీఓ వారికి సూచించారు. ఎంపీ ఓ కు వలస ఆదివాసి గిరిజనులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామానికి అధికారి రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సెక్రటరీలు, గిరిజన సంఘం నేతలు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చిర్ర రవి



పినపాక/తరంగాలు

బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా చిర్ర రవి, ప్రధాన కార్యదర్శిగా కవిత ఎన్నికయ్యారు. అధ్యక్ష బరిలో ఉన్న చిర్ర రవి, మేదరమెట్ల శ్రీనివాస్‌లు 16 ఓట్లతో గెలుపొందగా, మొదటి ఆరు నెలల పాటు చిర్ర రవి అధ్యక్షుడిగా కొనసాగుతారని ఎన్నికల అధికారి వెల్లడించారు. ఈ సందర్భంగా ఓటు వేసిన న్యాయవాదులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# పాకెట్ మని తో సమాజసేవ

తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ పట్టణంలో ఫ్రెండ్స్ మెడికల్ ప్రొప్రైటర్ రశీద్ కుమార్తె పుట్టినరోజు సందర్భంగా తాను దాచుకున్న పాకెట్ మనీ తో బాటసారులకు ప్రయాణికులకూ దాహార్తి తీర్చేందుకు మజ్జిగ ప్యాకెట్లు అందించారు అలాగే సితారంపురం లో యాక్సిడెంట్ కూ గురైన ఒక వ్యక్తి కి నడిచేందుకూ వీలుగా స్టాండ్ అందిచారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న అమీర్అలి మాట్లాడుతూ చిన్నపిల్లలు ఎదిగేక్రమం లో కుటుంబ సభ్యుల ఇంట్లో పేద్దవాళ్ళని అనుసరిస్తారు పుట్టినరోజు జరుపుకుంటున్న ఈ చిన్నారికి మార్గదర్శి వారి పెదనాన్న డా.మునిర్ అహ్మద్ షరిఫ్ అతి తక్కువ ఫీజు తో రోగులకి వైద్యం అందిస్తూ అత్యవసర సమయాల్లో రక్తదాతలతో రక్తదానం చేయిస్తూ నిరాశ్రయులైన వృద్ధులకు తమవంతు సహకారం అందిస్తూ ఎంతోమందికి సేవరంగంలో స్ఫూర్తిదాయకంగా నిలిచారు అందుకే ప్రతి కుటుంబం కూడ సేవ దృక్పథంతో ఉంటూ తమ పిల్లలని సేవరంగంలో ప్రోత్సహిస్తూ ఉండాలని కోరారు ఈ కార్యక్రమం లో రశీద్ శ్రీనివాస్ రెడ్డి, షాహీర్, సాయి, తదితరులు పాల్గొన్నారు



# కరెంట్ షాక్ తో గేద మృతి



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

దామరచర్ల మండలం కేజేఆర్ కాలనీ చెందిన వాంకుడోత్ రమేష్ తండ్రి తావు కు చెందిన 80 వేల రూపాయల ఖరీదు గల గేదె మిర్యాలగూడ మండలం లోని వెంకటాద్రిపాలెం గ్రామ పరిసర ప్రాంతాల్లో రైతు పొలం లో మోటర్కు ఉన్నటువంటి కరెంటు తీగ తగిలి కరెంట్ షాక్ తో మృతి చెందింది రైతుకు గేదె ఒక్కటే ఉండడంతో అది కూడా మరణించిందని కన్నీరు పెట్టుకున్నాడు ప్రభుత్వం సాయం అందించి నష్టపరిహారం చెల్లించాలని వాంకుడోత్ రమేష్ కోరారు.

# దాతలు ఆదుకోండి

-ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఈమె ను మానవత్వం తో కాపాడుకుందాం



తరంగాలు/ వరంగల్ టౌన్ :

ఈమె పేరు : పూరెళ్ల స్వప్నశ్రీ వయసు : 38 సం,, లు, వృత్తి రీత్యా కూలీ పని చేసుకుంటూ జీవనం సాగించే కుటుంబం, ఊరు :వెల్లంపల్లి, మం :పరకాల జి :హనుమకొండ ఈమెకు ఒక అరుదైన వ్యాధి లుపాస్ ఎనిమియా బోన్ మ్యారో వ్యాధి వచ్చింది, ఈ వ్యాధి లక్షణాలు ఎముకలలో ఉండే మజ్జ రక్తకణాలను ఉత్పత్తి చేయడం మానేస్తుంది రక్తకణాలు మరల ఉత్పత్తి కావాలంటే బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లంట్ అత్యవసరమని హైదరాబాద్ నిమ్స్ డాక్టర్స్ చెప్పారు. ఈ ఆపరేషన్ ఖర్చు 18 లక్షలు ఆరోగ్య శ్రీ లో 50% సహాయం అయినప్పటికీ, ఇంకా కొంత ఆర్థిక సహాయం అత్యవసరం అని వైద్యులు తెలియజేశారు. ఈమె ఫోన్ పే , గూగుల్ పే , పేటీఎం నంబర్ 9542538099 దయచేసి మీ వంతు సహాయం చేసి ప్రాణాలు కాపాడగలరని వేడుకుంటున్నారు.

# పలువురికి మార్గదర్శకుడు హెచ్ఎం వెంకటరెడ్డి

-ఘనంగా కల్వల పీఎస్ హెచ్ఎం వెంకటరెడ్డి ఉద్యోగ విరమణ అభినందన మహోత్సవం

తరంగాలు/కేసముద్రం/


ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన హెచ్ఎం వెంకటరెడ్డి పలువురికి మార్గదర్శకుడని ఉపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య, చిలుక నాగయ్య,రౌతు లక్ష్మీనారా యణ అన్నారు.కేసముద్రం మండలం, కల్వల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం గా విధులు నిర్వహించిన వంగాల వెంకటరెడ్డి ఉద్యోగ విరమణ అభినందన మహోత్సవమును శనివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తినిబద్ధతతో పనిచేసిన వెంకటరెడ్డి విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్ది, విద్యార్థుల అభిమానాన్ని చూరగొన్నారని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం వెంకటరెడ్డి దంపతులను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.ఈ సమావేశానికి అధ్యక్షులుగా ఇంచార్జ్ హెచ్ఎం.చిలుక నాగయ్య, సమన్వయ కర్తగా రౌతు లక్ష్మీనారాయణ,ముఖ్య అతిథిలుగా చీకటి వెంకట్రాం నర్సయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యా య బృందం సుమలత, స్వరూప,ఉమేశ్వర్, శ్రీమతి తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ మండలంలో మూడు గంటలు విద్యుత్ సరఫరా నిలిపివేత


## -ఏఈ అమర్ సింగ్

తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి



మిర్యాలగూడ కరెంటు మరమ్మతులు చేయుట కొరకు 33 కెవి లైన్ లో ఉట్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో రేపు అనగా ఆదివారం రోజు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు 33 కె.వి కరెంటు లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించుట కొరకు సబ్టేషన్ పరిదిలో ఉన్న గ్రామాలు ఉట్లపల్లి, యాధ్గార్పల్లి, కాల్వ పల్లి, కాల్వ పల్లి తండా, ఎర్రవల్లపాడు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున కరెంటు గృహ వినియోగదారులు మరియు వాణిజ్య వినియోగదారులు రైతులు విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు సహకరించగలరు.


## శివరామగిరి ఆలయం 3 వ వార్షికోత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్



తరంగాలు/కేసముద్రం/

కేసముద్రం మండల ఉప్పరపల్లి గ్రామంలో సీతారామ చంద్ర స్వామి,రామలింగేశ్వర స్వామి, గ్రామ దేవత బొడ్రాయి తల్లి మూడవ వార్షికోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ .అనంతరం బలరాం నాయక్ మాట్లాడుతూ మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు అష్ట ఐశ్వర్యలతో విరజిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు ,బండారు దయాకర్, పీసీసీ సభ్యులు దస్రునాయక్, ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, తండ రామయ్య చాగంటి రాములు, తండ సంపత్, ఆవుల లింగయ్య, అడప రమేష్ ,పోగాకుల రమేష్, అరిగే విజేందర్,బైరు రాజు కుమార్ , రాయబారపు భూమయ్య, పలుస వెంకన్న, నలగుర్తి ఉపేందర్ ,ముజ్జు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి ఎన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన లింగిరెడ్డి హరిమి రెడ్డి కుమారుడు వివాహం హైదరాబాదులోని తార కన్వెన్షన్ హాల్లో కుటుంబ సభ్యులు , బంధుమిత్రుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది.. ఈ వివాహ వేడుకకు మిర్యాలగూడ నియోజకవర్గ యువనాయకులు ఎన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు వారి వెంట నల్గొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, దామరచర్ల మండలం వైస్ ఎంపీపీ కటికం సైదులు రెడ్డి, వీర్లపాలెం మాజీ గ్రామ సర్పంచ్ నేనావత్ కోటి నాయక్, మంగళ్ దుబ్బ తండా మాజీ సర్పంచ్ రవి నాయక్ ,నాగరాజు యాదవ్ తదితరులు ఉన్నారు..

## హరితహారం లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**



తరంగాలు/మహబూబాబాద్/

తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషిచేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో హరితహారం కార్యక్రమంపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. 2024-25 వార్షిక సంవత్సరానికి సంబంధించి ఆయా శాఖల వారీగా హరితహారం కింద నాటాల్సిన మొక్కలకు సంబంధించిన లక్ష్యాలను నిర్దేశిస్తూ ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో సాధించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. లక్ష్యాల సాధన కోసం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ హరితహారం అమలుతీరును పకడ్బందీగా పర్యవేక్షించాలన్నారు. రోడ్లకిరువైపులా ఖాళీ ప్రదేశాల్లో నాటిన మొక్కలను గమనించి, వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికలు రూపొందించాలని ఆదేశించారు. మునిసిపాలిటీ లలో, గ్రామ పంచాయతీ లలో మొక్కలు నాటుటకు అనువైన స్థలాల ఎంపికలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.అండ్.బి.ఈఈ తానేశ్వర్,పంచాయతీ రాజ్ ఎస్.ఈ సురేష్, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, డి.పి.ఓ హరిప్రసాద్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ శాంతకుమారి, జిల్లా పంచాయతీ అధికారి అభిమన్యుడు, మహబూబాబాద్ అటవీ డివిజనల్ అధికారి కృష్ణమాచార్య,ఎక్సైజ్ సీఐ.నీరజ తదితరులు పాల్గొన్నారు.

## ఈసీ మెంబర్ గా న్యాయవాది పెండ్యాల అనిల్ కుమార్

**-ప్రాక్టీస్ మొదలుపెట్టిన అనతి కాలంలోనే అత్యున్నత పదవి....**



తరంగాలు/ వరంగల్ టౌన్ :

వరంగల్ జిల్లా కాశిబుగ్గ, శాంతినగర్ ప్రాంతానికి చెందిన న్యాయవాది, పెండ్యాల కొమురయ్య సరోజన ల రెండవ కుమారుడు అనిల్ కుమార్, తను చిన్నప్పటినుండి ఎంతో కష్టపడి చదువుకుని 2016వ సంవత్సరంలో హనుమకొండ లోని ఆదర్శ లా కాలేజి లో న్యాయవాద విద్యను అభ్యసించి 2019 లో హైకోర్టులో న్యాయవాదిగా ఎన్రోల్మెంట్ చేపించుకుని మన హనుమకొండ అదాలత్ లో రెగ్యులర్ గా న్యాయవాద ప్రాక్టీస్ ని ప్రారంభించి, పేదవాళ్ళకి న్యాయ సహాయం, న్యాయ సేవలు అందిస్తూ పలువురి చేత శభాష్ అనిపించుకుంటున్నాడు. తను చదువుకునే రోజుల నుండే తమ ప్రాంతానికి యూత్ అధ్యక్షుడిగా ఎన్నో సేవలందించాడు, ఎన్నో సేవా కార్యక్రమాలు, రక్త దానాలు చేస్తూ , పలువురు దగ్గర మెప్పు పొందిన అనిల్ కుమార్. పెండ్యాల, గతంలో ఎం ఎల్ ఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కూడా నియమితులయ్యారు, తెలంగాణ రాష్ట్ర వెయిటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (టి ఎస్ డబ్ల్యూ డబ్ల్యూ ఏ )కి గౌరవ అధ్యక్షులుగా ఉంటూ ఫంక్షన్ హాల్స్ లో పనిచేసే కూలీల సంక్షేమం కోసం పోరాడుతున్నారు. ప్రస్తుతం 2024 - 2025 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక వరంగల్ కోర్టుకి సంబంధించిన న్యాయవాదుల ఎలక్షన్లలో వరంగల్ జిల్లా ఈసి మెంబెర్ గా పోటీ చేసి అత్యధిక మెజారిటీ తో గెలుపొందాడు. పలువురు సీనియర్ న్యాయవాదులు, శ్రేయోభిలాషులు న్యాయవాది అనిల్ కుమార్ పెండ్యాల అభినందిస్తూ ప్రశంసిస్తున్నారు. న్యాయవాది అనిల్ కుమార్ పెండ్యాల భవిష్యత్తులో ఇంకా మరిన్ని పదవులు పొంది తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నారు.

## క్రైస్తవులకు నామ ఈస్టర్ శుభాకాంక్షలు

## చెడుపై మంచి విజయమే ఈస్టర్

తరంగాలుఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

క్రైస్తవ సోదర సోదరీమణులకు ఎంపీ నామా నాగేశ్వరరావు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మానవాళికి పాప విముక్తిని కల్పిస్తూ ఏసు క్రీస్తు తనని తాను త్యాగం చేసుకున్న రోజు గుడ్ ఫ్రైడ్ అయితే..తిరిగి పునరుద్దానుడై వచ్చిన రోజు ఈస్టర్ ఎంతో పవిత్రమైనదని అన్నారు.దేవుడు తిరిగొచ్చినందుకు ఈస్టర్ ని సందడిగా జరుపుకుంటారని, క్రైస్తవులు ఏసుని నిజమైన దేవుడిగా గుర్తించిన రోజే ఈస్టర్ అన్నారు. చెడుపై మంచి ఎప్పుడూ విజయం సాధిస్తుందని చెప్పడమే ఈస్టర్ ఆంతర్యం అన్నారు. ఈ రోజున ప్రార్థనలు చేస్తారు, విందులో పాల్గొంటారు. ఎగ్ రోలింగ్, ఎగ్ ట్యాపింగ్, ఎగ్ డెకొరేషన్ వంటి సాంప్రదాయ ఈస్టర్ గేమ్‌లు ఆడతారని తెలిపారు. ఈస్టర్ సందర్భంగా క్రైస్తవులకు, సన్నిహితులకు, స్నేహితులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రేమ, శాంతి, అహింసా మార్గంలో మానవాళి యావత్తూ నడుచుకోవాలని యేసుక్రీస్తు చేసిన బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. ప్రాణత్యాగం చేసిన క్రీస్తు మూడో రోజే సజీవుడై తిరిగొచ్చిన పవిత్ర దినం ఈస్టర్ అని, ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందంవెల్లివిరియాలని ప్రార్థిస్తూ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.సత్యం పట్ల విశ్వాసానికి ఉన్న శక్తిని తెలిపిన మహిమాన్వితమైన రోజు ఈస్టర్ అని కొనియాడారు. దేవుని దయతో అందరి హృదయాల్లో శాంతి, ఆనందాలు నిండాలని కోరుకుంటూ హ్యాపీ ఈస్టర్ అన్నారు. మీకు ఆనందం , ఆరోగ్యంతో కూడిన ఆశీర్వాదం ఆ దేవుడు అందించాలన్నారు. ఏసు ప్రేమ , త్యాగం గురించి ప్రతిబింబించే సమయం ఇతరులకు సేవ చేయడానికి మీకు స్ఫూర్తినివ్వాలన్నారు. యేసుక్రీస్తు మరణాన్ని జయించి పునరుత్థానం పొందడానికి సూచికగా ఈస్టర్ ను ఘనంగా జరుపుకుంటారని అన్నారు. యేసుక్రీస్తు పునరుత్థానం క్రైస్తవ చరిత్రలో ఒక కీలకమైన సంఘటన అని, మరణం అంతం కాదని పాప విముక్తి కొత్త జీవితానికి ఇది నాంది అనే ఒక ఆశను ప్రజలకు అందిస్తుందని నామ నాగేశ్వరరావు అన్నారు.



## గుడ్ ఫ్రైడే , ఈస్టర్ క్రైస్తవుల రన్ ఫర్ జీసస్

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

ఖమ్మంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం శనివారం అట్టహాసంగా ప్రారంభమై ముగిసింది. సందర్భంగా ఖమ్మం క్రైస్తవుల ఆధ్వర్యంలో జయహో. యేసు మరణించి తిరిగి నిజముగా లేచియున్నాడని నినాదాలు చేశారు.క్రైస్తవుల ర్యాలీని శనివారం ఉదయం ఏడు గంటలకు ఎన్టీఆర్ సర్కిల్ నుండీ కొత్త బస్ స్టాండ్ , బైపాస్ రోడ్డు , డి.ఆర్.డి.ఏ మరియు బస్ డిపో ఎదుట నుండి పెవిలియన్ గ్రౌండ్ వరకు కొనసాగింది. క్రైస్తవులు జయహో.యేసు నిజముగా లేచియున్నాడు , క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియై యున్నాడు , ఇదిగో లోకపాపములను మోసుకొనిపోవు దేవుని గొఱ్ఱపిల్ల...దేవుడు లోకమును ఎంతో ప్రేమించునని, యేసు చెప్పెను నేనే. సత్యమును.జీవమును.మార్గమును, మనమింకను పాపులమైయుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయేను అని నినాదాలు చేసుకుంటూ సుమారు 2000 మందితో ఘనంగా ఈ ర్యాలీని నిర్వహించారు . కన్వీనర్ చల్లగుండ్ల రమేష్ బాబు అధ్యక్షత వహించగా బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తుంపాల కృష్ణ మోహన్ , సి.ఎస్.ఐ పీస్ కమిటి చైర్మన్ పల్లా రాజశేఖర్, క్రైస్తవ పెద్దలు ఏర్పుల ప్రభాకర్, జెండా ఊపి ప్రారంభించరు. ఈ కార్యక్రమంలో మహసేన జిల్లా అధ్యక్షులు మందా సంజీవ రావు , ఐక్య వేదిక అధ్యక్షులు తిమోతి , బిషప్ జాన్ కాంతారావు, పాస్టర్ ఆదాం, పాస్టర్ వేముల సత్యం , పాస్టర్ జాకోబ్ జాన్ , పాస్టర్ ఎన్. బాలస్వామి, కే .బాబురావు , అభిషేక్ ,రవికిరణ్ , బి.పాల్ , జగన్ , ఐజెక్ , సంజీవరావు, ఖమ్మం పట్టణంలో వున్న అన్నీ సంఘాల క్రైస్తవ నాయకులైన పెద్దలు , తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



## కాంగ్రెస్ రాగానే 9 గ్యారెంటీల అమలు

(మొదటి తరువాయి)

రెడ్డి శనివారం నాడు ప్రారంభించారు. 9 గ్యారెంటీలకు సంబంధించిన కరపత్రం, డోర్ స్టిక్కర్ ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు 15 వందల అప్లికేషన్లు వచ్చాయని వివరించారు. దరఖాస్తు చేసుకున్న వారిపై సర్వే చేసి, రాష్ట్ర నాయకుల అభిప్రాయాలు తీసుకొని ఎంపిక చేస్తున్నామని పేర్కొన్నారు. 'కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల్లో ఒక నమ్మకం. రాష్ట్రానికి హోదా రావాలి. ఇప్పటికీ విభజన హామీలు అమలు కావడం లేదు. చంద్రబాబు బీజేపీతో 2014లో పొత్తు పెట్టుకొని విడాకులు తీసుకున్నారు. ఇప్పుడు మళ్లీ పొత్తు పెట్టుకున్నారు. జగన్‌ను నిర్మలా సీతారామన్ మోదీకి దత్తపుత్రుడు అన్నారు. ఒకరిది బహిరంగ పొత్తు.. మరొకరిది రహస్య పొత్తు. బాబుకి, జగన్ ఓటేస్తే బీజేపీకే ఓటు అని అర్థం అయ్యేలా చెప్పాలి. బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అని చెప్పాలి. ప్రత్యేక హోదా 10 ఏళ్లు కావాలని బాబు మోసం చేశాడు. అధికారం అనుభవించి రాష్ట్ర ప్రజలను మోసం చేశాడు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజీనామాలు చేద్దాం అని చెప్పిన జగన్ ప్రజలను మోసం చేశాడు. హోదా వచ్చి ఉంటే రాష్ట్రం అభివృద్ధి జరిగి ఉండేది. వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవి. రాష్ట్ర ప్రజల గౌరవాన్ని జగన్ తాకట్టు పెట్టారు. హోదా ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని' షర్మిల స్పష్టం చేశారు.



# జిల్లాలో పెండింగ్ కేసులను తక్షణమే పరిష్కరిద్దాం

**-జిల్లా జడ్జి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్.**





తరంగాలు/మహబూబాబాద్/

జిల్లాలో పెండింగ్ లో ఉన్న వివిధ కేసులను తక్షణమే పరిష్కరిద్దామని,సంవత్సరాల తరబడి కోర్టుకు రాకుండా తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిలను వెంటనే కోర్టులో హాజరుపరచాలని, జైల్లో మగ్గుతున్న ఖైదీలను సకాలంలో కోర్టులో హాజరుపరిచి వారి కేసులను కూడా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుందామని,ఈరోజు జిల్లా కోర్టు ఆవరణలో మహబూబాబాద్ జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ మరియు ఇతర పోలీసు శాఖ అధికారులతో జరిగిన పెండింగ్ కేసుల సత్వర పరిష్కార సమీక్ష సమావేశంలో పాల్గొని ప్రసంగించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్, ఎక్కువమంది ముద్దాయిలుగా ఉన్న కేసులలో ఒకరిద్దరూ కోర్టుకు హాజరుకాని కారణంగా మిగిలిన వారు సంవత్సరాల తరబడి కోర్టు చుట్టూ తిరగడం వారి కేసు కూడా పెండింగ్ లో ఉండడం జరుగుతుందని తెలిపారు. అలా జాప్యం కాకుండా చూడాలంటే మిగిలిన ముద్దాయిలను సకాలంలో కోర్టుకు హాజరుపరిచి కేసు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ చెప్పడం జరిగింది. అదేవిధంగా పోలీస్ వారు కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేయు విధానం మరియు పంచనామా రాయు విషయమై తగు సూచలు చేయడం జరిగింది.కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి,జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతి కుమార్,సూపరింటెండెంట్ అమరేందర్,జిల్లా కోర్టు పిపి చిలకమారి వెంకటేశ్వర్లు, ఫోక్సోకోర్ట్ పి పి పద్మాకర్ రెడ్డి, మహబూబాబాద్ మరియు తొర్రూరు డివిజన్ల డి.ఎస్.పీ లు,సర్కిల్ ఇన్స్పెక్టర్స్, స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, కోర్ట్ కానిస్టేబుల్స్ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు కిట్లు

**-డాక్టర్ ముస్తాక్ అహ్మద్**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి


మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రఖ్యాత చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ యువతకు స్ఫూర్తి ప్రదాత అని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కొనియాడారు. పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేసేందుకు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ ముందుకొచ్చారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో హమీద్ షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పవిత్ర రంజాన్ మాసంలో మానవతా దృక్పథంతో పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను అందజేసిన డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు అద్వితీయమని హమీద్ షేక్ కొనియాడారు. రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లిం సోదరసోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకొవాలని, ప్రతీ ఒక్కరిపై అల్లా అనుగ్రహం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముజీబ్ రెహ్మాన్, నజీర్, బాబా, తదితరులు పాల్గొన్నారు

# ఉన్నత పాఠశాల విద్యార్థులకు డిజిటల్ క్లాసులు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

ఉన్నత పాఠశాల విద్యార్థులకు డిజిటల్ క్లాసులు చేపట్టాలని, పాఠశాలలకు సరఫరా చేసిన ఐఎఫ్పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్) లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్, చింతకాని మండలం నామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు చేపడుతున్న డిజిటల్ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు 3, కస్తూరిబా బాలికల విద్యాలయాలకు 6 చొప్పున, ఉన్నత ప్రాధమికొన్నత పాఠశాలలకు ఒకటి చొప్పున ఐఎఫ్పి లను పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు పాఠాల బోధన, డిజిటల్ తరగతుల ద్వారా సులభంగా అర్థం అవుతుందని, ఉపాధ్యాయులకు బోధన కూడా సులువు అవుతుందని ఆయన తెలిపారు. అంతకుముందు కలెక్టర్, పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి, పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో మౌలిక సదుపాయాలకల్పన ను తనిఖీ చేశారు. పరీక్షలకు సంబంధించి జవాబుపత్రాల రవాణా పకడ్బందీగా చేయాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, చింతకాని మండల తహసీల్దార్ రమేష్, ఎంపిడివో రామయ్య, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 292వ రోజు అన్నదాన కార్యక్రమం



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో కొండాపూర్ గ్రామం చిల్పూర్ మండలం జనగాం జిల్లాకు చెందిన వెల్దే ప్రసన్న వినయ్ దంపతుల కూతురు వెల్దే మైత్రి మల్లేశ్వరి పుట్టినరోజు సందర్భంగా వెల్దే ప్రసన్న - వినయ్ సహకారంతో ఓయాసిస్ అనాధాశ్రమం వడ్డేపల్లి చర్చ్ హనుమకొండ లో ఉన్న చిన్నారులకు 292వ రోజు మధ్యాహ్నం,సాయంత్రం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పుట్టినరోజు వేడుకలు చిన్నారుల మధ్య జరుపుకోవడం జరిగింది. అనంతరం పిల్లలకు స్వీట్లు,కూల్ డ్రింక్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెల్దే ప్రసన్న - వినయ్ వెల్దే మైత్రి మల్లేశ్వరి, నేరెళ్ల రవికుమార్ యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ కోలా రాజేష్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ అలువల పృథ్వి ఉప్పరపల్లి రాజ్ కుమార్ మునిగాల రాంప్రసాద్ సృజన జ్యోతి భావన బిటుకూరి యాకయ్య పాలకుర్తి విష్ణు ఎస్.కె ముస్తఫా లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) ఊరటి రవికుమార్ యాద రవి కుమార్ చెలిమల్ల అశోక్ కుమార్ తూనం రాము సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ మోడెం రాజశేఖర్ గౌడ్ నాగవెళ్ళి కార్తిక్ లు పాల్గొనడం జరిగింది.

# ఏప్రిల్ 2024 అడ్మిషన్ల కోసం ఎడ్యుకేషనల్ స్కాలర్షిప్లను ప్రకటించిన ఆకాష్

**-మెడికల్,ఇంజనీరింగ్ ఫౌండేషన్ కోర్సులకు 90 శాతం వరకు స్కాలర్షిప్**
**-ఐ ఎ సి ఎస్ టి తక్షణ ప్రవేశం స్కాలర్షిప్ అంచనాను అనుమతిస్తుంది**
**-అమరవీరుల పిల్లలకు 100 శాతం ట్యూషన్ ఫీజు మినహాయింపులు**
**-రక్షణ రంగ వ్యక్తుల,సెక్యూరిటీ ఏజెన్సీలు తీవ్రవాద-బాధిత వ్యక్తుల పిల్లలకు 10శాతం ఎక్కువగా స్కాలర్షిప్**
**-ఈ కార్యక్రమంలో 2014 నుండి ఇప్పటి వరకు 75,000 మంది విద్యార్థులకు ప్రయోజనం**
**-టెస్ట్ ప్రిపరేటరీ సర్వీసెస్ లో జాతీయ స్థాయిలో అగ్రగామి**
**-ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ వైద్యులు ఇంజనీర్లు కావాలనే తమ కలలను సాకారం చేసుకునేందుకు**
**-ఏప్రిల్ లో ప్రారంభం కానున్న కొత్త సెషన్**




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

ఎడ్యుకేషనల్ స్కాలర్షిప్ లను ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ ప్రకటించింది.శనివారం హన్మకొండ అంబేద్కర్ సెంటర్లోని వారి బ్రాంచ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రీజినల్ సేల్స్ హెడ్ భరత్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అగ్రగామిగా ఉన్న ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ వైద్యులు, ఇంజనీర్లు కావాలనే తమ కలలను సహకారం చేసుకునేందుకు వేలుగా 2024 ఏప్రిల్ లో ప్రారంభం కానున్న తమ కొత్త సెషన్ ప్రారంభానికి ముందు విద్యార్థుల కోసం వివిధ స్కాలర్షిప్లను ప్రకటిస్తున్నామని తెలిపారు. అడ్మిషన్ కమ్స్ స్కాలర్షిప్ టెస్ట్ ద్వారా మెడికల్, ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశానికి 90 శాతం వరకు స్కాలర్షిప్ ను అందిస్తున్నామన్నారు. దానితోపాటు అమరవీరుల పిల్లలకు, రక్షణ సిబ్బంది, తీవ్రవాద ప్రభావిత వ్యక్తుల పిల్లలకు ప్రత్యేక తగ్గింపులను అందిస్తున్నామన్నారు. ఈ స్కాలర్షిప్ ల ద్వారా 2014 నుండి ఇప్పటివరకు 75,000 మంది విద్యార్థులు ప్రయోజనం పొందారని వారు తెలిపారు. ఇటీవల జరిగిన జెఈఈ మెయిన్స్ 2024 లో 41,263 మంది విద్యార్థులు పరీక్షలో అర్హత సాధించారని తెలిపారు. ఆకాష్ సంస్థ గత 35 సంవత్సరాలుగా జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించడంతోపాటు అనేకమందిని డాక్టర్లుగా, ఇంజనీర్లుగా తీర్చిదిద్దిన చరిత్ర ఉందని వారు తెలిపారు. 315 కేంద్రాల ద్వారా నాలుగు లక్షల విద్యార్థులతో నడుస్తున్న ఆకాష్ విద్యాసంస్థలు వారం వారం ఏఐటిఎస్ ఎగ్జామ్ నిర్వహించి ఆలిండియా స్థాయిలో విద్యార్థులను ప్రతిభవంతులుగా తయారు చేస్తున్నామని అన్నారు.ఇటీవల జరిగిన జే ఈ ఈ మెయిన్స్ 2024లో 41,263 మంది విద్యార్థులు పరీక్షకు అర్హత సాధించగా,ఆకాష్ తన విజయాన్ని వేడుక చేసుకుంది. గుర్తించదగిన విజయాలలో 4,198 మంది విద్యార్థులు 95 అంతకంటే ఎక్కువ పర్సంటైల్ స్కోర్ సాధించారు,అయితే 939 మంది విద్యార్థులు 99 అంతకంటే ఎక్కువ పర్సంటైల్ స్కోర్ ను సాధించారు.హైదరాబాద్ కు చెందిన రిషి శేఖర్ శుక్లా 100 పర్సంటైల్ సాధించారు,కర్నాల్ కు చెందిన అభిరాజ్ సింగ్,తిరునల్వేలి కి చెందిన శ్రీరామ్ ఎ హైదరాబాద్ కు చెందిన విశ్వనాథ్ కెఎస్ అసాధారణమైన 99.99 పర్సంటైల్ సాధించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ అమిత్ కుమార్,అసిస్టెంట్ డైరెక్టర్ రామావతు లక్ష్మణ్,బ్రాంచ్ మేనేజర్ నాగారాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆఫీస్ సూపరిండెంట్ బుచ్చయ్య సేవలు మరువలేనివి



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ ఆధ్వర్యంలో ఎంజీఎం ఆసుపత్రి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెంట్ గా పనిచేసి ఈరోజు పదవీ విరమణ పొందుతున్న బజ్జూరి బుచ్చయ్య దంపతులను ఘనంగా సన్మానించి పదవీ విరమణ పత్రమును అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎంజీఎం సూపరిండెండెంట్ వి చంద్రశేఖర్ మాట్లాడుతూ బుచ్చయ్య తన 37 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో అటు ఉద్యోగుల నుండి ఇటు అధికారుల వరకు అందరి మన్ననలు పొంది సమర్థవంతంగా విధులు నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు.వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ బుచ్చయ్య ఎంజీఎంలో పనిచేసిన కాలంలో విధుల పట్ల పూర్తి నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు.హన్మకొండ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ బుచ్చయ్య తనకి గురువుతో సమానమని, పదవీ విరమణ అనంతరం తన శేష జీవితాన్ని ఆరోగ్యంగా సుఖశాంతులతో గడపాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బుచ్చయ్య దంపతులను గజమాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంవోలు డాక్టర్ మురళి ,డాక్టర్ శ్రీనివాస్, ఎంజీఎం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శంకేష్ శిరీష్ కుమార్,వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాదె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం ,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, కత్తి రమేష్ , లక్ష్మీ ప్రసాద్,ఎంజిఎం యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్ రవీందర్, కోశాధికారి నాగేశ్వర్ ,ఎంజిఎం ఏడి లక్ష్మీరాజ్యం సిటీ అధ్యక్షులు వెలిశాల రాజు జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, గద్దల రాజు సంయుక్త కార్యదర్శి వంగ రవీందర్,భాను ప్రకాష్ శ్రీకాంత్ ,శ్రీలక్ష్మి ఉదయ్ ,రమణ ,యాదగిరి ,రమేష్ ,భాస్కర్, గోపి, సత్యనారాయణ, అర్చన, స్వరూప రాణి,ఉమాదేవి ,మురళి ,కిషన్ లతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పద్య నాటక పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ పట్టణంలోని కళా భారతి నందు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర బాషా సాంస్కృతిక శాఖ మరియు మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్త నిర్వహణలో జాతీయ స్థాయి పద్య నాటక, సాంఘిక నాటికల పోటీల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ ఆర్ నాటికల ప్రదర్శనల అనంతరం కళాకారులకు బహుమతులు అందజేశారు...

## బిల్లా సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



తరంగాలు/రాయపర్తి

రాయపర్తి మండల కేంద్రంలోని మస్జీద్ ఏ నూర్ లో రంజాన్ పండుగ ఉపవాసాలు సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు, రైతు బంద్ మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండీ నయీమ్, బీసీ సెల్ అధ్యక్షులు చెవ్వు కాశీ నాథం, కో ఆప్షన్ మెంబెర్ అశ్రఫ్ పాషా, పార్టీ ముఖ్య నాయకులు ముద్రబోయిన సుధాకర్, పోగులకొండ వేణు, సదర్ హుస్సేన్, ఎండీ అక్బర్, అఫ్సర్, అక్బర్, మోహినొద్దీన్, ఎల్లస్వామి, చందు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

తరంగాలు /హనుమకొండ ప్రతినిధి

హైదరాబాద్ బంజార హిల్స్ రోడ్ నెం 12 మినిస్టర్స్ క్వార్టర్స్ లోని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలతో మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం రోజున సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరూ కడియం శ్రీహరి ఏ నిర్ణయం తీసుకున్న తమ సంపూర్ణ మద్దత్తు ఉంటుందని ముక్త కంఠంతో నినదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.....

బిఆర్ఎస్ పార్టీ ఒడిదుడుకులను ఎదుర్కొంటుంది.బిఆర్ఎస్ పార్టీ నాయకులు చాలా మంది అయోమయంలో ఉన్నారు.అరూరి రమేష్ వద్దు అంటేనే కడియం కావ్యకు టికెట్ ఇచ్చారు.పార్టీ ఒడిదుడుకులలో ఉన్నా పోటీ చేయాలనీ అనుకున్నాం.ఉమ్మడి వరంగల్ జిల్లాలో చాలా మంది నాయకులు పార్టీని వీడి ఇతర పార్టీలలో చేరారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ చాలా వరకు బలహీన పడింది.వరంగల్ పార్లమెంట్ పరిధిలోని నాయకుల నుండి ఎలాంటి సహకారం లభించలేదు.సమావేశాలు ఏర్పాటు చేద్దాం అంటే ఏవేవో కారణాలు చెబుతున్నారు.వరంగల్ పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీకి పరిస్థితులు బాగాలేవు.నా వెంట ఉన్న నాయకులు, కార్యకర్తలు 10ఏళ్ళు అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లుగానే ఉన్నారు.ఇప్పుడు అధికారంలో లేక ప్రతిపక్షంలో ఉన్నాం.అలాగే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని ఇంకా ఎంతో అభివృద్ధి చేసుకోవాల్సి ఉంది.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోవాల్సి ఉంది.మొదటిసారి పోటీ చేస్తున్న కడియం కావ్యను ఓడిపోయే పార్టీ నుండి పోటీ వద్దు అనుకున్నాం.ఎవరిని అడగకుండానే ఈ నిర్ణయం తీసుకున్నాం.నియోజకవర్గ నాయకులు పెద్ద మనసుతో మమ్మల్ని క్షేమించాలి.కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయమని పిలుపు వస్తుంది.నిన్న ఏఐసిసి ప్రతినిధులు, పిసిసి ప్రతినిధులు వచ్చి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు.మా నియోజకవర్గ నియోజకవర్గ నాయకులను, కార్యకర్తలను అడిగిన తర్వాతే నిర్ణయం చెబుతానని చెప్పాను.మీ అందరి అభిప్రాయం మేరకే నా నిర్ణయం ఉంటుంది.మీ అందరి సహకారంతోనే నేను ముందుకు వెళ్తాను.నేను ఇంకా పార్టీ మారముందుకే నాపై తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు.బిఆర్ఎస్ పార్టీ ఎవరికీ కూడా అన్యాయం చేయలేదు.తాటికొండ రాజయ్య గాని,



అరూరి రమేష్ గాని, పసునూరి దయాకర్ లు పార్టీ మారినప్పుడు ఎవరూ మాట్లాడలేదు.కానీ ఇప్పుడు అందరు మాట్లాడుతున్నారు.ఈ స్థాయిలో విమర్శలు ఎందుకు విమర్శలు చేస్తున్నారో మీరు అర్థం చేసుకోవాలి.ఎంత ఎక్కువగా విమర్శలు వస్తే అంత ఎక్కువ బలం ఉందని అర్థం.అవకాశలు అందరికి వస్తాయి... కానీ వచ్చిన అవకాశాలను ఏవిధంగా ఉపయోగించుకున్నాం అనేదే ముఖ్యం.కొంత మంది నెలల తరబడి పార్టీలో చేరతామని వాల్ల ఇళ్ల చుట్టూ తిరిగారు అయినా చేర్చుకోలేదు.కానీ వాల్లే మన ఇంటికి వచ్చి పార్టీలో చేరమని అడుగుతున్నారు.కొంత మంది వచ్చిన అవకాశాలను చెడగొట్టుకొని ఎదుటి వాళ్లపై విమర్శలు చేస్తున్నారు.నా 10సం.రాల బిఆర్ఎస్ ప్రస్థానంలో ఒక్క తప్పు కూడా చేయలేదు.ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడలేదు.రియల్ ఎస్టేట్,భూ కబ్జాలు చేయలేదు.నేను ప్రయివేట్ యూనివర్సిటిలు పెట్టుకోలేదు.నన్ను విమర్శించే నైతిక అర్హత ఏ ఒక్కరికి లేదు.30సంవత్సరాల నా రాజకీయ జీవితంలో నాపై ఒక్క కేసు కూడా లేదు.చాలా మంది పార్టీని, ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని విచ్చలవిడిగా ఆస్తులు కూడబెట్టుకున్నారు.నన్ను ప్రశ్నించే హక్కు ఒక్క స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు మాత్రమే ఉంది.అంతేకాని ఎవరికి కూడా నన్ను విమర్శించే స్థాయి గాని, అర్హత గాని లేదు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు నేను జీవితాంతం రుణపడి ఉంటాను.నన్ను ఆశీర్వదించినట్లే నా కూతురు ను ఆశీర్వదించాలి.నా



బిడ్డను మీ చేతుల్లో పెడుతున్నా మీ ఇంటి బిడ్డగా,అక్కగా, చెల్లీగా నిండు మనసుతో ఆశీర్వదించాలన్నారు.

**కడియం కావ్య మాట్లాడుతూ......**

కడియం అంటే ఒక వ్యక్తి కాదు.... వ్యవస్థ అని ఇప్పుడు అందరికి తెలుస్తుంది.మీ అభిమానం,సహకారం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలి.కడియం కు ఉన్న ఆస్తి ఏంటి అంటే అది నియోజకవర్గ ప్రజలే నీతి,నిజాయితీలే అయన అంతస్తులు అందరూ ఆస్తులను కాపాడుకోవడానికి పార్టీలు మారుతారు.... కానీ కడియం శ్రీహరి మాత్రం నియోజకవర్గ కార్యకర్తలను కాపాడుకోవడానికి పార్టీ మారుతున్నారు.ఇంకా పార్టీ మారకముందే ఒక్కక్కరు ఏవిదంగా విమర్శిస్తున్నారో చూస్తున్నాం.ఎవరు ఎలాంటి వారు అనేది ఈరోజుతో తెలిసిపోయింది.మీ అందరి సహకారంతో మీ ముందుకు వస్తున్నాను.మీ ఇంటి బిడ్డగా నన్ను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరుతూ,మీ అందరికి సేవ చేసే అవకాశం నాకు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నీ భూస్థాపితం చేయడం బ్రిటిష్ వల్ల కూడా కాలేదు బిజెపితో అయితదా?

**-నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్**

తరంగాలు /నడికూడ:

పరకాల శాసనసభ్యులు ప్రియతమా నేత రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీకి చెందిన బ్యాంక్ అకౌంట్ లను ఫ్రీజ్ చేయడానికి నిరసిస్తూ నడికూడ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయడం బ్రిటిష్ వల్ల కూడా కాలేదు బిజెపితో అయితదా అని ప్రశ్నించారు, ఈరోజు భారతదేశ ప్రజలు స్వేచ్ఛ వాయువులతో బ్రతుకుతున్నారంటే కాంగ్రెస్ పార్టీ అలుపెరుగని పోరాటం చేసి దేశానికి స్వాతంత్రం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశం నుండి కాంగ్రెస్ పార్టీని దూరం చేయాలని నిర్వీర్యం చేయాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తుండు అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ యొక్క ఆర్థిక వనరుల పైన దెబ్బ కోసం ఎదురుచూస్తుండు కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన రాహుల్ గాంధీ పైన ఎన్నో కేసులు పెట్టి వేధించిన చూసినం భారత్ జోడో నాయ్




యాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యల పరిష్కారం కోసం పరితపిస్తున్న రాహుల్ గాంధీ దేశ ప్రజలు ప్రధానిగా చూడాలని అన్నారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి గెలిచే అవకాశాలు చాలా ఉన్నాయి దానిని ఏ విధంగానైనా దెబ్బకొట్టాలని కాంగ్రెస్ పార్టీ ఆర్థిక మూలాల పైన దాడి చేస్తున్నారు. ప్రజాస్వామ్యవాదులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దీన్ని పూర్తిగా ఖండిస్తున్నాం అని కరాకండిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి డా.మలహాల్ రావు, రాయపర్తి ఎంపిటిసి పర్నెం శ్రీలత - మల్లారెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, మాజీ జెడ్పిటిసి పాడి కల్పన ప్రతాప్ రెడ్డి, ధర్మారం మాజి సర్పంచ్ సదానందం, నడికూడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పం కుమార్ స్వామి, సీనియర్ నాయకులు పెద్దబోయిన రవీందర్ యాదవ్, కంటాత్మకూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బైరపాక భద్రయ్య, నర్సక్కపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు జుంకాజువ్వ కుమార స్వామి, సర్వాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మనోహర్, వరికోల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు దేవ్ రమేష్, చౌటుపర్తి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓదెల రవి, పులిగిల్ల గ్రామ కమిటీ అధ్యక్షుడు బళ్ళు రమేష్, ముస్తాలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు దామోదర్, ధర్మారం గ్రామ కమిటీ అధ్యక్షుడు గడల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## పార్టీ వీడుతున్న వారిపై అనర్హత

**-స్పీకర్‌కు నోటీస్ ఇచ్చేందుకు వచ్చిన బిఆర్ఎస్**

తరంగాలు-హైదరాబాద్



తమ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరాలని భావిస్తున్న,చేరిన వారిపై అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ భావిస్తోంది. ఇప్పటికే దానం నాగేందర్‌తో పాటు పలవురు కాంగ్రెస్‌లో చేరారు. కడియం శ్రీహరి కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధం అయ్యారు. ఈ క్రమంలో చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ యోచిస్తోంది. అనర్హత వేటు వేయించే దిశగా బీఆర్ఎస్ ముందుకు సాగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కడియం శ్రీహరి స్టేషన్ ఘనపూర్ నుంచి పోటీ చేసి గెలిచారు. లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తన కూతురు కడియం కావ్యకు టిక్కెట్ కూడా ఇప్పించుకున్నారు. కానీ కొన్ని రోజులకే వారు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్‌కు పిటిషన్ ఇచ్చేందుకు అసెంబ్లీకి వచ్చారు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, లక్ష్మారెడ్డి, ముఠా గోపాల్ శనివారం అసెంబ్లీకి వచ్చారు. అయితే స్పీకర్ అందుబాటులో లేరని సిబ్బంది చెప్పడంతో అసెంబ్లీ కార్యదర్శికి పిటిషన్ ఇవ్వాలని నిర్ణయించారు. ఆయన కూడా లేరని చెప్పడంతో ఎమ్మెల్యేలు అక్కడి నుంచి వెనుదిరిగారు.

## వైసిపిలో చేరిన జనసేన నేత

**-పితాని బాలకృష్ణకు కండువా కప్పిన జగన్**



తరంగాలు-అనంతపురం,

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గం జనసేన కో-ఆర్డినేటర్‌గా ఉన్న పితాని బాలకృష్ణ.. సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. సీఎం జగన్ ఆయనకు వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పితాని బాలకృష్ణతో పాటు పలువురు జనసేన నేతలు వైసీపీలో చేరారు. కాగా, 2014 నుంచి 2019 వరకు ముమ్మిడివరం వైసీపీ కోఆర్డినేటర్‌గా పితాని బాలకష్ణ ఉన్నారు. అయితే, 2019లో పితానికి వైసీపీ టికెట్ నిరాకరించడంతో.. ఆ పార్టీకి గుడ్‌బై చెప్పిన బాలకృష్ణ.. ఆ వెంటనే జనసేన పార్టీలో చేరారు.. గత ఎన్నికల్లో జనసేన తరపున ముమ్మిడివరం అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దిగినా విజయం సాధించలేకపోయారు. అయితే, ఇప్పుడు జనసేన సీటు నిరాకరించడంతో తిరిగి వైసిపిలో చేరారు.

# కాంగ్రెస్ వి అమలుకాని 420 హామీలు

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి...**

**-వర్ధన్నపేట మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం**

తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు తూల్ల.కుమారస్వామి ఆధ్వర్యం లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి.దయాకర్ రావు,నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది.సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు,అమలు కానీ 420 హమిలీచ్చి గద్దె నెక్కి 100



రోజుల్లో పూర్తిగా వైపల్యం చెందింద న్నారు అతి త్వరలోనే ప్రజల విశ్వాసం కొల్పొక తప్పదు అని,ఇక బీజేపీ పార్టీ అనేక తప్పుడు కేసులతో పార్టీ నాయకులను ఇబ్బందికి గురి చేస్తున్నది. ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు అన్నారు.రానున్న రోజుల్లో టి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం కాయమని, ఏ ఒక్క కార్యకర్త కూడా అధైర్య పడొద్దు అని వర్ధన్నపేట మూడు మండలాలను వర్ధన్నపేట,ఐనవోలు, పర్వతగిరి, నేను ఇంఛార్జి తీసుకుంటాను మరియు ప్రతి ఒక్క కార్యకర్తను కంట్టికి రెప్పల కాపాడుకుంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అన్నామనేని.అప్పారావు, జెడ్పీటీసీ మార్గం.బిక్షపతి,అత్మ చైర్మన్ గుజ్జ. గోపాల్ రావు,మాజీ మార్కెట్ చైర్మన్ గూజ్జ.సంపత్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ కోమండ్ల.ఏలెందర్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు పోనుగోటి.చందర్ రావు,వివిధ గ్రామాల ఎంపీటీసీలు,మాజీ సర్పంచ్ లు,గ్రామ పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిదులు,రైతు కన్వీనర్, డైరెక్టర్,పార్టీ ముఖ్య కార్యకర్తలు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులచే రైల్వే ప్రమాదాలపై అవగాహన



**తరంగాలు /నడికూడ:**
దేశంలో ఎక్కడో ఒకచోట ఏదో ఒక రోజు రైల్వే గేట్ల వద్ద ప్రమాదాలు జరుగుతూ ఉంటాయని, మనం నిత్యం పేపర్లో, టీవీలలో చూస్తూ ఉంటాము. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండడం కోసం నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నో బ్యాగ్ డే సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ రైల్వే గేట్ల వద్ద జరిగే ప్రమాదాలను నివారించేందుకు విద్యార్థులకు ప్రత్యక్షంగా నాటకీకరణం ద్వారా చూపించి ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన చేయించడం జరిగింది. పాఠశాలలోనే రైల్వే ట్రాక్ ను ఏర్పాటు చేసి, విద్యార్థులను ఒక ట్రైన్ గా, తోటి విద్యార్థులను ట్రైన్ వస్తున్నప్పుడు గేట్ దాటుతున్నట్టుగా నాటకీకరణ చేపించి ప్రమాదాలు జరుగుతున్న తిరును కండ్లకు అద్దం పట్టే విధంగా చేయించడం జరిగింది. ట్రైన్ వస్తున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించి చెప్పడం జరిగింది. ఇలా ప్రత్యక్ష బోధన కలిగించడం ద్వారా విద్యార్థుల్లో జీవితాంతం మర్చిపోకుండా ఉండే విధంగా ఉపయోగపడడమే కాకుండా రైల్వే గేట్ల వద్ద జరిగే ప్రమాదాలను వారి తల్లిదండ్రులకు కూడ అవగాహన కల్పిస్తారని, అనే వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థులను ఫీల్డ్ ట్రిప్స్ తీసుకువెళ్లడం, అదేవిధంగా ప్రత్యక్ష అనుభవాన్ని విద్యార్థుల్లో కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయుడు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ తో బేటి అయిన
# సి ఐ ఎస్ ఎఫ్ డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ నందన్





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల బందోబస్తు, శాంతిభద్రతలపై సెంట్రల్ ఫోర్స్ ఉన్నతాధికారులతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సమావేశమయ్యారు. ముందుగా పోలీస్ కమిషనర్ కార్యాలయానికి చేరుకున్న సీఐఎస్ఎఫ్ సౌత్ జోన్ డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ యం. నందన్ కి ఆహ్వానం పలుకుతూ పోలీస్ కమిషనర్ పుష్పగుచ్ఛం అందజేశారు. ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలు, అనుసరించాల్సిన వ్యూహం పై సెంట్రల్ ఫోర్స్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా బేటి అయినట్లు పెర్కొన్నారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని సరిహద్దు ప్రాంతాల్లో ఎన్నికల ముందు, ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో మద్యం, నగదు, మాధకద్రవ్యాల అక్రమ రవాణా నియంత్రణ చర్యలు, సరిహద్దు మార్గాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో పకడ్బందీగా తనిఖీలు, ఇరు రాష్ట్రాల సరిహద్దు పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకొంటూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రూపొందించిన ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తూ ప్రశాంత వాతావరణ కల్పిస్తూ.. ఎన్నికల బందోబస్తు విజయవంతం చేస్తామని అన్నారు. ఇప్పటికే మూడు కంపెనీల కేంద్ర బలగాలు జిల్లాకు చేరకున్నాయని, రానున్న రోజుల్లో బలగాల సంఖ్య మరింత పెరుగుతుందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో కేసులు నమోదైన వారు ప్రస్తుతం ఎక్కడున్నారు, వారి కదలికలపై దృష్టి సారించాలని క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. తీరు మారకుండా వ్యవహరించే వారిపై ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో అసిస్టెంట్ కమాండెంట్ మనోజ్ కుమార్ మౌర్య, డిప్యూటీ కమాండెంట్ మాల్కిత్ సింగ్ పాల్గొన్నారు.

## వరంగల్ పార్లమెంట్ టికెట్
# దొమ్మటి సాంబయ్య కి కేటాయించాలి

**తరంగాలు /పరకాల:**
శనివారం రోజున స్థానిక పరకాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు పరకాల మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకులు వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ దొమ్మటి సాంబయ్య కి కేటాయించాలని కోరుతూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు పరిధిలో అత్యధిక జనాభా 83 లక్షల జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాల సామాజిక వర్గానికి రెండు సీట్లు కేటాయించారు. కాబట్టి దళిత సామాజిక వర్గమైన చిన్న జాతి వారు కాకుండా ఎక్కువ జనాభా కలిగిన మాదిగ జాతి కి వరంగల్ పార్లమెంట్ టికెట్ కేటాయించి కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచించి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ, ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసినటువంటి దోమ్మటి సాంబయ్య, అలాంటి వారి కాకుండా ఇతరులకు ఇస్తే ఊరుకునేది లేదని ఓట్లు చీలిపోయే పరిస్థితి ఉందని, బలమైన అభ్యర్థి ఒక దొమ్మటీ సాంబయ్యకే ఉందని కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నటువంటి, దళిత సామాజిక వర్గానికి కృషి చేస్తున్నటువంటి వారు మన సాంబయ్య, మన తెలంగాణ రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిష్టానం పై



- ధర్నాలో పాల్గొన్న దళిత జాతి కాంగ్రెస్ నాయకులు

ఒత్తిడి చేసి వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కోసం ముఖ్యమంత్రి కృషి చేయాలని అంతేగాక దొమ్మటి సాంబయ్య పార్టీ కోసం ఎంతో పని చేశారని అలాంటివారిని బరిలో దింపితే అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని వెంటనే కాంగ్రెస్ అధిష్టానం టికెట్ దొమ్మటి సాంబయ్య కె కేటాయించాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద రాంచందర్, కౌన్సిలర్ పసుల రమేష్, మాజీ సర్పంచ్ ఇనగాల రమేష్, మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి, పరకాల మండల, పట్టణ ఎస్సి విభాగం అధ్యక్షుడు బొమ్మ కంటి చంద్రమౌళి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడెల్లి సదన్ కుమార్, ఏకు రవికుమార్, బొచ్చు రవి, బొచ్చు మోహన్, కొక్కిరాల తిరుపతిరావు, పల్లెబోయిన శ్రీనివాస్, ఉడుత సంపత్, గోవింద ఉపేందర్, బొచ్చు భాస్కర్, బొచ్చు అనంత్, కోడెపాక రాజయ్య, మడికొండ సంపత్, పూరెల్ల సూర్యం, అల్లం రఘు నారాయణ, గోవిందా రవీందర్, చెరుపల్లి మొగిలి, దొమ్మటి మల్లయ్య, బొచ్చు జితేందర్, దొమ్మటి మధు, ఒంటేరు వరుణ్, అల్లం శ్రీ రామ్, దొమ్మటి కృష్ణ కాంత్, గోవిందా ప్రకాష్, గొట్టే రమేష్, ఒంటేరు సదానందం, ఒంటేరు సుధాకర్, ఒంటేరు రవికుమార్, మడికొండ చంగల్, కొయ్యడ రాజేష్, బొచ్చు కుమార్, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ అకౌంట్ లను ఫ్రీజ్ చెయ్యడం అప్రజాస్వామ్యం

**-వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు జక్కి శ్రీకాంత్..**



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**
బిజెపి ప్రభుత్వం రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయడం కోసం కుట్రలో భాగంగానే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఏఐసీసీ యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ అకౌంట్లను ఫ్రీజ్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు జక్కి శ్రీకాంత్‌లి అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని బలిపీఠం వైపు నెట్టేస్తుందని ఇష్టమునుసారంగా ఇన్కమ్ టాక్స్ సిబిఐ ఈడీలను ఉపయోగించుకొని రాజకీయ పార్టీలపై రాజకీయ నాయకులపై కుట్రపూరితమైన చర్యలు చేయడం రాజ్యాంగానికి విరుద్ధమని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఎన్నికల ముందు ఆర్థికంగా బలహీనపరచాలని చూస్తున్నారని కానీ దేశ ప్రజలు మొత్తము రాహుల్ గాంధీని ప్రధాని చేయడం కోసం సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు సుప్రీంకోర్టు ఎలక్ట్రోడ్ బాండ్లను అడిగినప్పుడు జాప్యం చేసింది బిజెపి ప్రభుత్వమేనని ఆ ఎలక్ట్రోల్ బాండ్ సమాచారంపై విచారణ జరపాలని, బిజెపి పార్టీకి వచ్చిన ఎలక్ట్రోల్ బాండ్లపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎలక్షన్ కమిషన్ స్పందించకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టేందుకు మోడీ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన రాహుల్ గాంధీ పైన ఎన్నో కేసులు పెట్టి వేధించింది చూసినం భారత్ జోడో యాత్ర మరియు నాయ్ యాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యల పరిష్కారం కోసం పరితపిస్తున్న రాహుల్ గాంధీ దేశ ప్రజలు ప్రధానిగా చూడాలని అన్నారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి గెలిచే అవకాశాలు చాలా ఉన్నాయి దానిని ఏ విధంగానైనా దెబ్బకొట్టాలని కాంగ్రెస్ పార్టీ ఆర్థిక మూలాల పైన దాడి చేస్తున్నారు. ప్రజాస్వామ్యవాదులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దీన్ని పూర్తిగా ఖండిస్తున్నాం అని అన్నారు.

## ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని
# ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం

**-ప్రజల తరపున ఎన్నికల హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ పై కొట్లాడుదాం.**
**-పదేండ్లలో తెలంగాణలో ఏ ఒక్కరోజు రైతన్నల ఆత్మహత్యలు జరిగిన సంఘటనలు లేవు.**
**-ప్రతి ఇంటికి తాగునీళ్లు ప్రతి ఎకరాకు సాగునీళ్లు. కళ్యాణ లక్ష్మీ రైతుబంధు కింద ఎకరాకు పదివేలు ఇచ్చాము**

**తరంగాలు /పరకాల:**
పరకాల నియోజకవర్గ కేంద్రంలోని ఎఫ్. జే గార్డెన్స్ లో శనివారం ఉదయం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ. పరకాల బీఆర్ఎస్ కార్యకర్తలను, నేతలను కంటికి రెప్పలా కాపాడుకుంటా అన్నివేళాల అండగా ఉంటా. ఎవరూ ఆధైర్యపడవద్దు ఎవర్కి ఆధికారం శాశ్వతం కాదు. ఎవరెన్నికి అక్రమకేసులు పెట్టిన వేదించిన పార్టీలోనే ఉందాం. వందరోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రజల తరపున ఎన్నికల హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ పై కొట్లాడుదాం. పదేండ్లలో తెలంగాణలో ఏ ఒక్కరోజు రైతన్నల ఆత్మహత్యలు జరిగిన సంఘటనలు లేవు. మూడు నెలల్లోనే రైతన్నల ఆత్మహత్యలు ఆటో డ్రైవర్స్ ఆత్మహత్యలు



-సమావేశంలో మాట్లాడుతున్న పరకాల మాజీ ఎమ్మెల్యే

నీళ్లు లేక పంటపోలాలు ఎండిపోతున్నాయి పరిపాలనను గాలికి వదిలేసి బీఆర్ఎస్ నేతలను ఎమ్మెల్యేలను కొనేపనిలో ఉంది కాంగ్రెస్ తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు ప్రజలు అన్ని గమనిస్తున్నారు. పదేండ్లు అధికారాన్ని అనుభవించి ఎమ్మెల్యేలుగా ఉండి ఇప్పుడు అధికార కాంక్షకోసం పదవుల కోసం పార్టీలు మారుతున్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ లోనే సంక్షోభం ఏర్పడుతుందని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. ప్రజల సమస్యలను గాలికొదిలేసి బీఆర్ఎస్ నేతలపై, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేదించడమే పనిగా పెట్టుకున్నారు. పదేండ్లలో మేము ప్రజలకోసం తప్పా ప్రతిపక్ష పార్టీల నేతలను కానీ కార్యకర్తలను కానీ వేధించిన సంఘటనలు లేవు పదేండ్లలో ప్రతి ఇంటికి తాగునీళ్లు ప్రతి ఎకరాకు సాగునీళ్లు. కళ్యాణ లక్ష్మీ రైతుబంధు కింద ఎకరాకు పదివేలు ఇచ్చాము. ఆసుపత్రులు జిల్లా కలెక్టర్ కార్యాలయాలను మెడికల్ కాలేజీలను నిర్మించాము. పదేండ్లలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా తీర్చి దిద్దితే కాంగ్రెస్ మాత్రం మూడు నెలల్లోనే దిగజార్చింది. స్థానిక ఎమ్మెల్యే పరకాల నియోజకవర్గంలో మంజూరు అయిన రోడ్లన్నీ రద్దుచేశారు. ఎమ్మెల్యే కి చిత్తశుద్ధి ఉంటే 100 పడకల హాస్పిటల్ నిర్మాణం పూర్తి చెయ్యండి. మంజూరైన రోడ్ల పనులు ప్రారంభించండి. ఎండిపోతున్న పంటపొలాలకు నీరందించండి. పార్టీని వీడిన వారితో మనకు నష్టం ఏమీలేదు. పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఎవరూ ఆధైర్యపడకండి. జెండా మోసే ప్రతి కార్యకర్తలు నేను అండగా ఉంటాను. పదేండ్లు అధికారంలో ఉన్నాము. ఏడాది లేకపోతే ఏమి కాదు మీకు ఏ కష్టమొచ్చిన నేను అందుబాటులో ఉంటాను. అన్ని విధాలుగా తోడుంటాను మాది రాజకీయ కుటుంబం కాదు. నేను పదవులకోసమో అధికారంకోసమో రాజకీయాల్లోకి రాలేదు. నేను ప్రజల కోసం..ప్రజల సంక్షేమం కోసం వచ్చాను మీతో ఉంటాను. మీమధ్యలో ఉంటాను. ధైర్యంగా ఉండండి..
నేను పార్టీ మారుతున్నానని కొంత మంది దుష్ప్రచారం చేస్తున్నారు. అలాంటివి మానుకోవాలని హెచ్చరిస్తున్నా. తెలంగాణ తెచ్చిన నాయకులు కేసీఆర్ వెంట ఉంటా. పార్టీ మారాల్సిన అవసరం నాకు లేదు. బి.ఆర్ ఎస్ పార్టీని వీడిన వారే పచ్చాత్తాప పడే రోజులు దగ్గరే ఉన్నాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దానం నాగేందర్‌పై వేటు వేయండి


**-ఇంకెన్ని రోజులు నాన్చుతారు**
**-ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**తరంగాలు-హైదరాబాద్,**



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన దానం నాగేందర్‌పై అసెంబ్లీ స్పీకర్ అనర్హతా వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కోరారు. శనివారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... మార్చ్ 18వ తేదీన సభాపతిని కలిసి దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్ వేసినట్లు తెలిపారు. దానం నాగేందర్ కాంగ్రెస్‌లోకి వెళ్లారని తాము ఫిర్యాదు చేసి12 రోజులైనా స్పీకర్ నుంచి స్పందన లేదన్నారు. అదనపు అఫిడవిట్ సమర్పించేందుకు సభాపతిని కలిసేందుకు వెళ్తే ఎవరూ లేరని చెప్పారు. కార్యదర్శిపై ఏం ఒత్తిళ్లు ఉన్నాయో... కానీ ఆయన కూడా అందుబాటులో లేరన్నారు. కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థిగా దానం నాగేందర్ పేరును అధికారికంగా ఎలా ప్రకటించారని ప్రశ్నించారు. సభాపతి నిర్ణయం తీసుకొని దానం నాగేందర్‌పై అనర్హతా వేటు వేస్తే దేశం మొత్తం హర్షిస్తారని చెప్పారు. నాగేందర్‌పై చర్య తీసుకుంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వారవుతారని అన్నారు. సభాపతి వెంటనే స్పందించాలని.. చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామన్నారు. నలుగురు ఎమ్మెల్యేలం పోతే కనీసం తమ వినతిపత్రం తీసుకోరా? అని ప్రశ్నించారు. సభాపతి చర్య తీసుకోకపోతే న్యాయస్థానానికి వెళ్తామని హెచ్చరించారు. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్లడం ఆ నేతలకు అంత సిగ్గుచేటు ఇంకోటి ఉండదన్నారు. కడియం శ్రీహరి పార్టీ మారడం నమ్మించి గొంతు కోయడమేనని అన్నారు. ప్రజలు ఆయనను చీకొట్టే పరిస్థితికి వచ్చారని చెప్పారు. ఇకపోతే ఎవరూ కడియంలా మాత్రం పార్టీకి ద్రోహం చేయరన్నారు. ఆయన వరంగల్ వెళ్తే ప్రజలు తరిమి కొట్టే పరిస్థితి ఉందన్నారు. పార్టీ నుంచి వెళ్లే నేతలకు రాబోయే కాలంలో అనర్హత వేటు వేస్తామని చెప్పారు. రైతులు లబోదిబోమని ఏడ్చే పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు.

# వేసవి ఆటవిడుపు విదేశాలకు వెళ్లిన రామ్‌చరణ్



తెలుగు చిత్ర పరిశ్రమకి కూడా వేసవి తాపం బాగా ఎక్కువైంది. అందుకే కథానాయకులు అందరూ ఈ వేసవి తాపం తట్టుకోవటానికి విదేశాలు విశ్రాంతి కోసం వెళుతున్నారు. ఇప్పుడు రామ్ చరణ్ కూడా అదే దారిలో విదేశాలకి తన స్పెషల్ విమానంలో బయలుదేరారు. ఇదే విషయాన్ని అతను తన చిత్రం ద్వారా చెప్పారు. తనకున్న ప్రత్యేక విమానంలో తన సీటుపై తన పెట్ డాగ్ కూర్చుని ఉంటే, రామ్ చరణ్ అదే సీటు అంచున కూర్చొని బయటకి చూస్తున్నారు ఆ చిత్రంలో. 27న పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న రామ్ చరణ్ ఆరోజు ఎంతో బిజీగా గడిపారు. అదేరోజు తెల్లవారుజామున తిరుపతి వెళ్లి వేంకటేశ్వరస్వామి సన్నిధిలో కుటుంబంతో సహా దర్శనం చేసుకొని అదే రోజు ఉదయం హైదరాబాదు చేరుకున్నారు. ఇక అక్కడ నుండి అభిమానులు రామ్ చరణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడానికి విచ్చేస్తూనే వున్నారు.అంతకు ముందు రామ్ చరణ్, శంకర్ దర్శకత్వంలో వస్తున్న 'గేమ్ చేంజర్' సినిమా విశాఖపట్నంలో చిత్రీకరణలో పాల్గొన్నారు. ఇలా వరసగా తీరిక లేకుండా పని చేస్తూ ఇప్పుడు చిత్రీకరణకు కొంత విరామం ప్రకటించి విశ్రాంతి కోసమని విదేశాలకి పయనం అయ్యారు. రామ్ చరణ్ థాయిలాండ్ వెళుతున్నట్టుగా తెలిసింది. శంకర్ తో చేస్తున్న 'గేమ్ చేంజర్' సినిమా ఇప్పటికే బాగా ఆలస్యం అయిందని అంటున్నారు. దిల్ రాజు ఈ సినిమాకి నిర్మాత. అయితే రామ్ చరణ్ కొన్ని రోజులు విశ్రాంతి తీసుకొని తిరిగి వచ్చి ఆ సినిమా చిత్రీకరణ పూర్తయ్యేవరకు పాల్గొంటారని తెలిసింది. తరువాత రామ్ చరణ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో చెయ్యవలసిన సినిమా చిత్రీకరణలో పాల్గొంటారు.






# హనుమాన్ చిత్రం ఓ అద్భుతం ప్రశంసలు కురిపించిన పరుచూరి

ఈ ఏడాది సంక్రాంతి బరిలో విజేతగా నిలిచి అద్భుతమైన వసూళ్లు సాధించిన 'హనుమాన్' చిత్రంపై రచయిత పరుచూరి గోపాలకృష్ణ ప్రశంసలు కురింపించారు. చిత్రంలో పాతాళభైరవి ప్రభావం ఉందని అన్నారు. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జా హీరోగా తెరకెక్కిన ఈ సినిమాలో ఓపెనింగ్ సన్నివేశంలోని ట్విస్ట్‌ను చివర్లో చూపించారని.. దాన్ని ఎవరూ ఊహించలేదన్నారు. 'హనుమాన్'ను చక్కగా తెరకెక్కించారు. ఆయన గొప్ప దైవభక్తుడు. అలాంటి ఆయన సాయంతోనే రాముడు.. సీతమ్మను లంక నుంచి విడిపించుకున్నాడు. ఈ సినిమా చూసేటప్పుడు పురాణాలన్నీ మన మనసులో మెదులుతూ ఉంటాయి. ఎన్టీఆర్ హీరోగా వచ్చిన 'పాతాళభైరవి' స్ఫూర్తి ఇందులో కొన్ని పాత్రల్లో కనిపించింది. ఆ సినిమా స్ఫూర్తితో రూపొందించిన హనుమంతుడి కథే 'హనుమాన్'. చిన్న పిల్లాడు పెద్ద విలన్‌లను పడగొట్టినట్లు చూపించడం బాగుండదు కాబట్టి ఆ అబ్బాయికి దైవశక్తి తోడున్నట్లు చూపించారు. 'పాతాళభైరవి' సినిమాను ఎన్టీఆర్‌తో తీయడానికి అందరూ భయపడ్డారు. కానీ, ఇప్పుడు 'హనుమాన్'ను తేజ సజ్జాతో తీసేందుకు ప్రశాంత్‌వర్మ భయపడలేదు. అతడి ధైర్యానికి హ్యాట్సాఫ్. తన స్క్రీన్‌ప్లేపై అంత నమ్మకం పెట్టుకున్నారు. ఓపెనింగ్‌లో హీరోను చిలిపి పనులు చేసే కుర్రాడిలా చూపించడం దర్శకుడి తెలివితేటలకు నిదర్శనం. ఒక సన్నివేశంలో హీరో తన చేతులతో కొండను ఎత్తుతాడు.. అప్పుడు గోవర్ధన గిరి ఎత్తిన శ్రీకృష్ణుడిలా కనిపిస్తాడు. కొండంత బలమున్న ఈ సినిమా కథను కూడా తేజసజ్జా తన భుజాలపై వేసుకున్నాడు. అతడిని ప్రశాంత్ వర్మ విజయంవైపు నడిపించారు. ఈ సినిమా క్రెడిట్స్ ఎక్కువ శాతం దర్శకుడికే వెళ్తాయి. పురాణాల్లోని పాత్రలన్నీ మన మనసుల్లో నిండిపోయాయి. వాటిని మనమంతా విశ్వసిస్తాం. ఆ విశ్వాసమే ప్రశాంత్ వర్మ 'హనుమాన్' తీయడానికి కారణమైంది. ఆయన్ని నమ్మిన నిర్మాతలను కూడా మెచ్చుకోవాలి. సినిమా విజయం అందులోని సన్నివేశాలపై ఆధారపడి ఉంటుంది. ఏ సీన్ తర్వాత ఏది రావాలనేది తెలిసి ఉండాలి. లేదంటే కష్టం. ఇందులోని ఎన్నో సన్నివేశాలను దర్శకుడు తెలివిగా ముగించారు. అక్కాతమ్ముళ్ల అనుబంధం కూడా అద్భుతం. అక్క పాత్రకు ఇచ్చిన ముగింపు నేను ఊహించలేదు. దేవుడి కోసం ఈ కథను చూపిస్తున్నాడు అనుకునే సమయానికి పగ, ప్రతీకారాలను చూపించారు. అలా చూపించడం డైరెక్టర్ తెలివితేటలే. చిన్న హీరోతో పెద్ద కథను నడిపిస్తున్నా అని ఆయన అనుక్షణం గుర్తుపెట్టుకున్నారు. చివరి అరగంట ఉత్కంఠభరితంగా ఉంది. ఈ సినిమా ఇప్పటికే వందల కోట్లు వసూళ్లు చేసింది. దీని గురించి పెద్దగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే అద్భుతమైన సినిమా తీసి నేటి తరాన్ని ఆకర్షించారు' అని దర్శకనిర్మాతలకు శుభాకాంక్షలు తెలిపారు.



# దాన్నే నిజం అనుకుంటే ఎలా? – రాశీఖన్నా

'తెరపై కనిపించేవన్నీ నిజాలు కావు. కేరక్టర్ పండించే క్రమంలో సాటి నటుడితో కాస్త క్లోజ్‌గా ఉంటాం. అది వృత్తి ధర్మం. దాన్నే నిజం అనుకుంటే ఎలా?' అంటూ చిరుబురులాడింది ఢిల్లీ భామ రాశీఖన్నా. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి ఆమె నటించిన 'యోధ' చిత్రం ఇటీవలే విడుదలై మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ఈ సినిమాలో సిద్ధార్థ్‌మల్హోత్రతో రాశీఖన్నా స్క్రీన్ కెమిస్ట్రీపై బాలీవుడ్ మీడియాలో తీవ్రమైన చర్చ నడుస్తున్నది. కొందరు నెటిజన్స్ అయితే, వీరిద్దరూ ప్రేమలో ఉన్నట్టు రాసేస్తున్నారు. తాజాగా ఈ వ్యవహారంపై రాశీఖన్నా స్పందించింది.' నేను ఇంట్రావర్ట్. సిద్ధార్థ్ మల్హోత్రా కూడా ఇంట్రావర్ట్. ఇద్దరివీ త్వరగా కలిసే మనస్తత్వాలు కావు. ఇద్దరం ఢిల్లీకి చెందిన వారమే. దాంతో మా ప్రాంతం గురించి మాట్లాడుకునేవాళ్లం. అది కూడా అరుదుగానే. పైగా మేమిద్దరం పరిచయస్తులం కూడా కాదు. ఇక కెమెరా ముందుకొస్తే పాత్రోచితంగా నటించడం మా బాధ్యత. 'యోధ'లో కథ అవసరం మేర నటించాం. తెరపై మా ఇద్దరి కెమిస్ట్రీ బావుందంటే, బయట కూడా అలాగే ఉంటాం అని కాదు. మా హద్దులు మాకు తెలుసు. మీ హద్దుల్లో మీరుంటే మంచిది' అంటూ ఘాటుగా స్పందించింది రాశీఖన్నా




# నితిన్, వెంకీ కుడుముల కాంబో బర్త్‌డే సందర్భంగా పోస్టర్ విడుదల

టాలీవుడ్ హీరో నితిన్, వెంకీ కుడుముల కాంబోలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే నితిన్ పుట్టినరోజు కావడంతో మూవీ నుంచి స్పెషల్ బర్త్‌డే విషెస్ తెలిపారు మేకర్స్. ఈ సినిమా నుంచి నితిన్‌కు బర్త్‌డే విషెస్ తెలుపుతూ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఇక ఈ పోస్టర్‌లో నితిన్ కమాండర్ గెటప్‌లో మాస్ లుక్‌లో అలరిస్తున్నాడు. అయితే నితిన్ ఈ సినిమాలో దొంగగా కనిపించబోతున్నాడు. నటకిరిటీ రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# సిందీప్ కిషన్ కొత్త మూవీ వైబ్



'ఊరుపేరు భైరవకోన' సినిమాతో ఈ ఏడాది హిట్ కొట్టాడు టాలీవుడ్ హీరో సందీప్ కిషన్. వి.ఐ.ఆనంద్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఫిబ్రవరి 16న విడుదలై రూ.40 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం మరో క్రేజీ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశాడు సందీప్. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ', మిషన్ ఇంపాసిబుల్' లాంటి సూపర్ హిట్ సినిమాలు తీసిన స్వరుప్ ఆర్ఎస్‌జే దర్శకత్వంలో సినిమా చేయబోతున్నాడు. ఈ సినిమాకు వైబ్ అని టైటిల్ పెట్టాగా.. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. వైబ్ ఫస్ట్ లుక్ గమనిస్తే.. ఫ్రెండ్షిప్ బ్యాక్‌గ్రౌండ్‌లో ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. మనం చాలా మందిని కలుస్తాము, కొంతమందిని ,మర్చిపోతాం, కొంతమందిని గుర్తుంచుకుంటాం, కొంతమంది కోసం మాత్రమే పోరాడతాం. కొంతమంది స్నేహితులు మాత్రం నీ కోసం ÷ట్ చేయడానికి రెడీగా ఉంటారు అంటూ ఈ పోస్టర్ కింద మేకర్స్ రాసుకోచ్చారు. ఇక ఈ సినిమాను మళ్ళీరావా, ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ, మసూద.. లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాల నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నాడు.